# చట్టం

సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక

నిజామాబాద్
ఆదివారం
27.07.2025

సంపుటి : 15 సంచిక: 315
పేజీలు: 7 వెల: రూ.5

ఎడిటర్ : సిరిగాద ప్రసాద్




## డేవిడ్ మెరుపు శతకం

పొట్టి ఫార్మాట్‌లో విధ్వంసక వీరుడు టిమ్ డేవిడ్ (37 బంతుల్లో 102, 6 ఫోర్లు, 11 సిక్సర్లు) మెరుపు శతకంతో విరుచుకుపడగా వెస్టిండీస్‌తో జరిగిన మూడో టీ20లో ఆస్ట్రేలియా ఘనవిజయం సాధించింది. సెయింట్ కిట్స్‌లోని వార్నర్ పార్క్ వేదికగా జరిగిన మూడో టీ20లో ఆసీస్.. ప్రత్యర్థి నిర్దేశించిన 215 పరుగుల భారీ లక్ష్యాన్ని 23 బంతులుండగానే దంచేసింది. ఛేదనలో 9 ఓవర్లకు ఆస్ట్రేలియా 87/4తో కష్టాల్లో పడ్డా బ్యాటింగ్‌లో ప్రమోషన్ పొందిన డేవిడ్.. విండీస్ బౌలర్లపై సిక్సర్లతో విరుచుకుపడ్డాడు. తాను ఎదురుకున్న తొలి 7 బంతుల్లో 15 పరుగులే చేసిన ఈ హిట్టర్.. గుడకేశ్ మోటీ వేసిన ఓవర్లో ఫోర్, వరుసగా నాలుగో సిక్సర్లు బాదాడు. ఆ తర్వాత అకీల్ ఓవర్లో 6, 4, 6తో 16 బంతుల్లోనే అతడి అర్ధ శతకం పూర్తయింది. మిచెల్ ఒవెన్ (36*) కూడా దూకుడుగా ఆడాడు. 17వ ఓవర్ తొలి బంతికి డేవిడ్.. బంతిని బౌండరీకి తరలించి టీ20లలో ఆసీస్ తరఫున అత్యంత వేగవంతమైన శతకంతో పాటు మ్యాచ్‌నూ ముగించాడు.

## లీడర్ అంటే నేర్చుకుని, మారేవాడే నాయకత్వ శిక్షణలో ఎమ్మెల్సీ కవిత



**చట్టం నిజామాబాద్:** తెలంగాణలో చురుకైన, కొత్త నాయకత్వాన్ని తీర్చిదిద్దడమే తెలంగాణ జాగృతి సంస్థ లక్ష్యమని ఆ సంస్థ అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. నేర్చుకుంటూ, మార్చుకుంటూ ముందుకు వెళ్లేవాడే నిజమైన నాయకుడని, కేవలం పదునైన విమర్శలు చేయాలని, దూషణలకు దిగవద్దని ఆమె యువతకు పిలుపునిచ్చారు. తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో శనివారం హైదరాబాద్‌లో నిర్వహించిన లీడర్ రాజకీయ శిక్షణ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కవిత కీలక ఉపన్యాసం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాలానికి అనుగుణంగా తెలంగాణ జాగృతి తన పంథాను మార్చుకుందని, కొత్తగా, ఆధునికంగా ఉండే సంస్థలే నిలబడతాయని అన్నారు. నాయకుడు అంటే కేవలం పదవులు ఉన్నవారే కాదని, సమాజంలో తొలి నాయకుడు ఇంట్లో ఉంటాడని తెలిపారు. నాయకుడు ఎవరో ఆకాశం నుంచి ఊడిపడరు. తల్లి గర్భంలోంచి ఎవరూ నాయకత్వ లక్షణాలతో పుట్టరు. నేర్చుకుంటూ, మార్చుకుంటూ ముందుకెళ్లేవాడే నాయకుడు అవుతాడు తప్ప, మూస పద్ధతిలో కొనసాగేవాడు నాయకుడు కాదు అని ఆమె వ్యాఖ్యానించారు.

**పక్కవారిని దూషించడం ట్రెండ్ కాదు కంటెంట్ లేకపోతేనే తిట్లు**

తోటివారి గోప్యతను, మర్యాదను కాపాడకుండా ఏది పడితే అది మాట్లాడడం ప్రస్తుత ట్రెండ్‌గా మారిందని కవిత ఆందోళన వ్యక్తం చేశారు. యూట్యూబర్లు ఈ ధోరణిని ప్రోత్సహిస్తున్నారని, ఎవరెక్కువ తిడితే వారికి అన్ని వ్యూస్ వస్తున్నాయని ఆవేదన చెందారు. తెలంగాణ జాగృతి నాయకులు దూషణలకు దిగకుండా పదునైన విమర్శలు చేయడం నేర్చుకోవాలని సూచించారు. తిట్లకు దిగజారామంటే విషయం లేదని అర్థం. పక్కోడిని తిడుతున్నారంటే కంటెంట్ లేనట్లు అర్థం అని కవిత స్పష్టం చేశారు. మహాత్మా గాంధీ ఎప్పుడూ ఎమ్మెల్యే, ఎంపీగా లేనప్పటికీ, నేటికీ ఆయన్ను గుర్తు చేసుకుంటామని, తెలంగాణ జాగృతి నుంచి గాంధీగిరికి కొత్త భాష్యం చెప్పాల్సిన అవసరం ఉందని అన్నారు.

**తెలంగాణ జాతికి అద్భుతమైన సాంస్కృతిక నేపథ్యం**

సాంస్కృతిక నేపథ్యం లేకుండా ఏ జాతి కూడా మనుగడ సాధించలేదని, అది పునాది లేని భవనం లాంటిదని కవిత వివరించారు. తెలంగాణ జాతికి అద్భుతమైన సాంస్కృతిక నేపథ్యం ఉందని, దాన్ని పరిరక్షించడమే తెలంగాణ జాగృతి లక్ష్యంగా పనిచేసిందని తెలిపారు. గత 19 ఏళ్లుగా తమ భాష, యాస, కట్టు, బొట్టు, బతుకమ్మ, బోనం వంటి వాటి గురించి జాగృతి పోరాడిందని గుర్తు చేశారు. తెలంగాణ ఉద్యమకాలంలో యాసను అవహేళన చేసిన వ్యక్తికి నంది అవార్డు ఇవ్వడాన్ని నిరసించిన ఏకైక సంస్థ తెలంగాణ జాగృతి అని, తెలంగాణకు వ్యతిరేకంగా ఉన్న ఆంధ్ర సినిమాలను అడ్డుకోవాలని పిలుపునిచ్చిన ఏకైక సంస్థ కూడా ఇదేనని కవిత వివరించారు. నమ్మిన సిద్ధాంతం కోసం ఎంత పెద్ద వ్యక్తులనైనా, ఎంత పెద్ద మాధ్యమాన్నైనా ఎదురొడ్డి నిలిచిన సంస్థ తెలంగాణ జాగృతి అని ఆమె తేల్చి చెప్పారు. తెలంగాణ ఆవిర్భావానికి ముందు రాష్ట్రం కోసం పోరాడామని, ఆ తర్వాత ప్రజల అభివృద్ధి కోసం పనిచేశామని, యువతలో నైపుణ్యాభివృద్ధి కోసం స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. తెలంగాణకు నష్టం జరుగుతుంటే తెలంగాణ జాగృతి ఊరుకోబోదని, తెలంగాణకు నష్టం చేసే బనకచర్ల ప్రాజెక్టును తెలంగాణ జాగృతి ఆపి తీరుతుందని ఎమ్మెల్సీ కవిత స్పష్టం చేశారు.



# యూరియా కొరత సృష్టిస్తే కఠిన చర్యలు

## ఎరువులు సరిపడా ఉన్నాయి

- రైతులు ఆందోళన చెందవద్దు
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**చట్టం, తూప్రాన్:** జిల్లాలో ప్రస్తుత వానాకాలం సీజన్ పంటల సాగు కోసం రైతుల అవసరాలకు సరిపడా యూరియా ఎరువుల నిల్వలు అందుబాటులో ఉన్నాయని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. తూప్రాన్ లోని తెలంగాణ రైతు అగ్రోస్ సేవా కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రికార్డులలో పేర్కొన్న విధంగా ఎరువుల నిల్వలు అందుబాటులో ఉన్నాయా లేవా అని పరిశీలించారు. ఎరువుల కొనుగోలు కోసం వచ్చిన రైతులను కలెక్టర్ పలుకరించి, సరిపడా ఎరువులు అందుతున్నాయా అని ఆరా తీశారు. జిల్లా వ్యాప్తంగా యూరియా సరిపడా అందుబాటులో ఉంచామని ఎక్కడా కొరత లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా ఎరువులు పురుగు మందుల దుకాణాలను రెవెన్యూ, పోలీస్ వ్యవసాయ శాఖ సమన్వయంతో జాయింట్ యాక్షన్ టీమ్స్ ఏర్పాటు చేసి నిరంతర తనిఖీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. జిల్లా లో ఇంకనూ జూలై నెలలో రైతులకు ఎంత మేరకు అవసరం ఉంటుందో అంతకుమించి యూరియా నిల్వ ఉందన్నారు. ఆగస్టు మాసానికి సంబంధించి ముందుగా ప్రతిపాదన పంపించగా ప్రభుత్వం సానుకూలంగా స్పందించి ముందుగానే యూరియా మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఆర్డీఓ జయ చంద్ర రెడ్డి పాక్స్ చైర్మన్ మెట్టు బాలకృష్ణారెడ్డి, మాజీ ఎంపీటీసీ కృష్ణ గౌడ్ ఇతర నాయకులు పాల్గొన్నారు. అనంతరం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను పంపిణీ చేశారు.





## ఈ రోడ్డుపై నడిచేదేట్ల సార్...?

**చట్టం న్యూస్ జహీరాబాద్:** జహీరాబాద్ పట్టణ పరిధిలో గల అల్లిపూర్ రైల్వే ట్రాక్ సమీపంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలకు విద్యార్థులు వెళ్ళే రహదారి అధ్వాన్నంగా మారిగా అదేవిధంగా ఆయా కాలనీల ప్రజలు, విద్యార్థులు ఈ దారిలో వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. శనివారం విద్యార్థులు రోడ్డుంతా బురదమైయం అవ్వడంతో నిరసన వ్యక్తం చేశారు. వర్షాలు మొదలైనప్ప టి నుంచి రహదారి మొత్తం బురదమయమై, వాహనాలు వెళ్లలేని పరిస్థితి ఏర్పడిందని కాలనీ వాసులు వాపోయారు.అంతేకాకుండా పాఠశాలకు వెళ్లేందుకు రోజూ ఎన్నో కష్టాలు ఎదుర్కోవాల్సి వస్తోందని, అత్యవసరానికి కూడా ఆటోలు కూడా రావడం లేదని తెలిపారు. ఎన్నోసార్లు రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని అధికారులను కోరినా ఫలితం లేకుండా పోయిందని కూడా అంటున్నారు. వర్షాకాలం మొదలవ్వగానే రహదారి బురదమయంగా మారుతుందని, బడికి వెళ్లే చిన్నారులకు ఇది పెద్ద సమస్య అవుతోందని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు .ఇప్పటికైన విద్యార్థుల ఆందోళనతో రోడ్డుకు వెంటనే రాష్ట్ర ప్రభుత్వం, ప్రభుత్వం నాయకులు,మరియు అధికారులు స్పందించి సమస్యను తక్షణమే పరిష్కరించాలని స్థానికులు విద్యార్థులు డిమాండ్ చేశారు..



## వీడీసీల అరాచకాలపై జిల్లా న్యాయసేవ అధికార సంస్థ సీరియస్

### జైలు, పాస్‌పోర్టు రద్దు హెచ్చరికలు



**చట్టం నిజామాబాద్:** గ్రామ అభివృద్ధి కమిటీలు (వీడీసీలు) తమ హద్దులు దాటి గ్రామ ప్రజలపై బహిష్కరణలు, అధిక జరిమానాలు విధించడం, తద్వారా ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగించడంపై జిల్లా న్యాయసేవ అధికార సంస్థ తీవ్ర హెచ్చరికలు జారీ చేసింది. చట్టం ఎవరికీ చుట్టం కాదని, వీడీసీలు తమ అక్రమాలను అదుపులో ఉంచుకోవాలని లేదా కఠిన చర్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని స్పష్టం చేసింది. తాళ్ల రంపూర్ (ఎర్గట్ల మండలం), మోర్తాడ్ మండలాల్లో నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ చైర్మన్ జి.వి.ఎన్. భారత లక్ష్మి మాట్లాడుతూ వీడీసీలు ఏ రాజ్యాంగ అధికారం కింద ప్రజలను వేధిస్తున్నాయని, ఏ ఆర్టికల్ ప్రకారం బహిష్కరించే హక్కు వారికి ఉందని ప్రశ్నించారు. ముఖ్యంగా బడుగు, బలహీన వర్గాలనే ఎందుకు బహిష్కరణలకు గురిచేస్తున్నారని నిలదీశారు. వీడీసీలు ప్రజలకు సహాయ సహకారాలు అందించే విధంగా ఉండాలని, ఇప్పటికైనా తమ తీరు మార్చుకోవాలని ఆమె హెచ్చరించారు. అదే విధంగా, జిల్లా పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య మాట్లాడుతూ వీడీసీ సభ్యులు తమ అక్రమాలను అదుపులో ఉంచుకోకపోతే, వారి కుటుంబాల నుండి ఉద్యోగ రీత్యా విదేశాలకు వెళ్లడానికి అనుమతులు నిరాకరిస్తామని, పాస్‌పోర్టులను రద్దు చేస్తామని తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. అనేక రకాల చర్యలతో పాటు కేసులు కూడా తప్పవని స్పష్టం చేశారు. వీడీసీలు అంటే గ్రామ అభివృద్ధికి తోడ్పడాలి తప్ప, ప్రజలకు ఇబ్బందులు కలిగించకూడదని సూచించారు. ఇకపై వీడీసీలపై ఎలాంటి వివాదాలు లేదా కేసులు వచ్చినా ఊరుకునే ప్రసక్తి లేదని ఆయన తేల్చి చెప్పారు. మహిళలు కూడా వీడీసీల అధ్యక్షత వహించి, గ్రామ మంచి కోసం పాటుపడాలని కోరారు. ప్రతి ఒక్కరికీ చట్టాలపై అవగాహన ఉండాలని తెలియజేశారు. ఈ సమావేశానికి ముందు, జిల్లా జడ్జి, పోలీస్ కమిషనర్ ఎస్సీ మాల సంఘం మరియు గౌడ్ సంఘాల గ్రామ అభివృద్ధి కమిటీల వల్ల బహిష్కరింపబడిన బాధితులను స్వయంగా కలిసి, వారి సమస్యలను విని, బాధలను అర్థం చేసుకున్న అనంతరం ఈ సదస్సులో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి కమ్ సెక్రటరీ డీఎల్ఎస్ఏ నిజామాబాద్, జ్యుడిషియల్ ఆఫీసర్ ఆర్మూర్ జి. ఉదయ్ భాస్కరరావు, స్టేట్ బార్ కౌన్సిల్ నిజామాబాద్ రాజేందర్ రెడ్డి, ఆర్మూర్ ఏసీపి వెంకట్ రెడ్డి, మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ ఆర్మూర్ వివేకానంద రెడ్డి, సీఐలు, ఎస్ఐలు, తదితరులు పాల్గొన్నారు.

## శాతవాహనలో నూతన భవనం ప్రారంభం



**చట్టం, కరీంనగర్:** కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే భూమిని సేకరించి విశ్వవిద్యాలయాన్ని ప్రారంభించామని నూతన బ్రాంచీలను ఏర్పాటు చేస్తామని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శనివారం శాతవాహన విశ్వవిద్యాలయంలో పరిపాలన భవన మొదటి అంతస్తులో పరీక్షల విభాగం కొరకు నిర్మించిన నూతన భవనాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. విశ్వవిద్యాలయంలో అంతర్గత నీటి సరఫరా పైప్ లైన్ ఏర్పాటు చేయడానికి 2.10 కోట్ల రూపాయలతో నిర్మించబోయే పనులకు శంకుస్థాపనతో పాటు కొత్తగా మరమ్మతులు చేసిన సెమినార్ హాల్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. 2008 లో దాదాపు 200 ఎకరాలు సేకరించి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో విశ్వవిద్యాలయాన్ని ప్రారంభించామని పార్లమెంట్ సభ్యుడిగా ఉండి కాంపౌండ్ వాల్ నిర్మాణం కూడా పూర్తి చేశామని, కొత్త కోర్సుల కోసం, ప్రాంగణాల కోసం ప్రయత్నించామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వమే హుస్నాబాద్ లో ఇంజనీరింగ్ కాలేజి, కరీంనగర్ క్యాంపస్ లో న్యాయ కళాశాలను ఫార్మసీ కళాశాల్లో ఎం ఫార్మసీ ఈ విద్యా సంవత్సరానికి తీసుకొచ్చామన్నారు. పార్లమెంట్ సభ్యుడుగా ఉన్నప్పుడు ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ కోర్సు తెచ్చామని అధికారములో ఉన్నా, ప్రతి పక్షంలో ఉన్నా కరీంనగర్ జిల్లాను విద్యలో ముందుంచటానికి ప్రయత్నం చేశానన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో విద్యాకు మొదటి ప్రాధాన్యత ఇస్తూ యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ, యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ, ఎర్త్ సైన్స్ యూనివర్సిటీల ఏర్పాటుతో తెలంగాణలో విద్యాపరమైన ఆవిష్కరణలు చేస్తున్నామని అన్నారు. ఆదర్శ పాఠశాలలు అభివృద్ధికై మాతృభాష, అంతర్జాతీయ భాషైన ఇంగ్లీష్ కి కూడా ప్రాధాన్యత ఇస్తున్నామని అన్నారు. విద్యార్థులు స్కిల్స్ పెంచుకొని మంచి ఉద్యోగాలు సంపాదించాలని, శాతవాహన యూనివర్సిటీని తెలంగాణ లోనే అత్యున్నత స్థానం పొందేలా కృషి చేయాలన్నారు. శాతవాహనులు పరిపాలించినందుకు విశ్వవిద్యాలయంలో వారి విగ్రహాన్ని ఆవిష్కరణ చేసుకుందామని, శాతవాహన ఉత్సవాలు కరీంనగర్ లో ఘనంగా జరుపుకుందామని జిల్లా కేంద్రం ముద్దు బిడ్డగా యూనివర్సిటీ నీ మరింత అభివృద్ధి చేస్తామని ఉమ్మడి జిల్లాకు ఎక్కడ విద్యకు సంబంధించిన సమస్యలు ఎదురైన మా దృష్టికి తీసుకురమ్మని కోరారు.

# కౌశిక్ రెడ్డికి ఘోర అవమానం

- కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మను గాడిదపై ఊరేగించి చెప్పలతో కొట్టి కాల్చిన వైనం
- కమలాపూర్ లో BRS ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కి జీవితంలో మరిచిపోలెని అవమనం జరిగింది





**చట్టం, కమలాపూర్ :** హనుమకొండ మండల కేంద్రంలో కమలాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యం లో ,బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ ఆదేశాల మేరకు కమలాపూర్ మండల నాయకులు మరియు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని , కౌశిక్ రెడ్డి కి బుద్ధి వచ్చేలా గాడిదకి కౌశిక్ రెడ్డి ఫోటో ని తగిలించి ఊరేగిస్తూ నిరసన తెలుపుతూ మరోసారి ఇలాంటి తప్పడు వ్యాఖ్యలు చేయకుండ నోరు అదుపులో పెట్టుకోకుంటే ఇక మీదట గ్రామాలలో తిరుగనీయం అంటూ కౌశిక్ రెడ్డి ఖబర్దార్ అని హెచ్చరిస్తూ దిష్టి బొమ్మ తగలబెట్టిన కమలాపూర్ మండల నాయకులు , బేషరత్ గా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి క్షమాపణ చెప్పకపోతే నియోజకవర్గంలో తిరుగనీయకుండా తరిమికొడతామని హెచ్చరించారు. ఆధారాలు లేకుండా అనుచిత వ్యాఖ్యలు చేసిన కౌశిరెడ్డి పై వెంటనే కేసు ఫైల్ చేయాలని కమలాపూర్ పోలీస్ స్టేషన్లో శుక్రవారం తెలిసిందే సందర్భంగా పోలీసులకు వెంటనే కేసు బుక్ చేయాలని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కోరడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి రవీందర్ గారు, మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బాలసాని రమేష్ గౌడ్, మాజీ ఎంపీటీసీ మౌటం కుమారస్వామి, మాజీ ఎంపీపీ తడక శ్రీకాంత్, మాట్ల రమేష్, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ప్రెసిడెంట్ రాహుల్, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ ధర్మల శ్రీకాంత్, యూత్ కాంగ్రెస్ నాయకులు గాలిబ్ నవీన్, ఆడెపు శ్రీకాంత్, మొగిలి జల శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బొల్లం రాజి రెడ్డి, పుల్లూరు శ్రీనివాసరావు, పోడేటి బిక్షపతి, కెత్తే రవి, ధర్మల సదానందం, కంభంపాటి ప్రసాద్, రామచందర్, వాసాల శ్రీనివాస్, మనీష్, పుల్ల శోభన్, బండి కుమారస్వామి, మారేపల్లి మహేష్, రాజ్ కుమార్, సుభాష్, కనకరత్నం, దేవేందర్, మొండిద్దుల నాగరాజు, తాటిపాముల రాములు, రమణా రెడ్డి, గణేష్, సత్యపాల్, తోట శంకరయ్య, వోల్లాల శ్రీనివాస్, పైసా శరత్, తాళ్లపల్లి గణేష్, కనకరత్నం, జక్కుల రాజు, వంగ రామకృష్ణ, గండ్రకోట రఘుపతి, ఇస్తారి, అనిల్, పాకరాజు, పాక చంద్రమౌళి, పాక అనిల్, భాష బోయిన రమేష్, ఎర్ర గొల్ల అనిల్, గోల్కొండ సదానందం, బండి కుమార్ స్వామి, కొత్తపల్లి రాజు, పూజారి రమేష్, మేకల అనిల్, కొలుగూరి కుమార్, పెరమళ్ళ పరశురామ్ గౌడ్, శనిగరపు రమేష్, పుల్ల సునీల్, అంకర్ అశోక్ సమ్మిరెడ్డి, సుదర్శన్, సమ్మిరెడ్డి, శివానందం, కృష్ణమూర్తి, తక్కలపల్లి అశోక్ రావు మార్కెట్ డైరెక్టర్లు కెత్తే విజేందర్, ఆకినపల్లి బిక్షపతి, మహిళా కాంగ్రెస్ పార్టీ నాయకురాలు ఆడపు విజయ, ఒగ్గోజు రజిత తదితర కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు & అనుబంధ సంఘాల నాయకులు & యూత్ కాంగ్రెస్ &NSUI నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తహశీల్దార్‌కు ఉపాధ్యాయ సమస్యలపై మెమోరాండం అందజేత




**చట్టం భూపాలపల్లి ప్రతినిధి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మొగుళ్ళపల్లి మండలంలో ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి డిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి నేతృత్వంలో ఉపాధ్యాయ సంఘ నాయకులు తహశీల్దార్ జూలి సునితకు మెమోరాండం అందజేశారు. మండలాధ్యక్షుడు మహేష్, జనరల్ సెక్రటరీ సిరాజుద్దీన్ సమన్వయంలో ఈ కార్యక్రమం జరిగింది. మెమోరాండంలో జీఓ నెం.25 సవరణ, ప్రతి పాఠశాలలో కనీసం ఇద్దరు ఉపాధ్యాయులు ఉండేలా చర్యలు, 40 మంది విద్యార్థులున్న తరగతులకు ఒక ఉపాధ్యాయుని నియమించడం, పెండింగ్ బిల్లుల విడుదల, రిటైర్డ్ టీచర్లకు పెన్షన్ ప్రయోజనాల అమలు, సిపిఎస్ రద్దు చేసి ఓపిఎస్ పునరుద్ధరణ, 2003 డిఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ ఎంపిక అవకాశాన్ని కల్పించాలి అనే అంశాలు చేర్చారు. అదేవిధంగా జూనియర్ లెక్చరర్ పదోన్నతుల్లో స్కూల్ అసిస్టెంట్లకు 40% వాటా కొనసాగింపు, సమగ్ర శిక్ష ఉద్యోగులకు జీతాల విడుదల, కేజీబీవీ, యూఆర్ఎస్, కాంట్రాక్ట్ ఉద్యోగులకు బేసిక్ పే అమలు, మోడల్ స్కూల్స్, గురుకుల సిబ్బందికి 010 పద్ధతిలో వేతనాలు చెల్లింపు, హెల్త్ కార్డుల ఏర్పాటు, పిఆర్సీ నివేదికను వెంటనే తీసుకురావడం, 2023 జూలై 1నుంచి అమలు చేయడం, ఎయిడెడ్ పాఠశాలలను ప్రభుత్వంలో విలీనం చేయడం, ఎయిడెడ్ టీచర్లకు ప్రమోషన్లు కల్పించడం వంటి డిమాండ్లు వెల్లడించారు. పాఠశాల అవసరాలకు కాకుండా వ్యక్తిగత అవసరాల కోసం ఉపయోగిస్తున్న పైరవీ డిప్యూటేషన్లను రద్దు చేయాలని కోరారు. ఈ సమస్యలు మాత్రమే కాకుండా, అనేక శాఖల పరమైన మరియు సర్వీస్ సంబంధిత సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ దృష్టికి తీసుకురావడమే లక్ష్యంగా డిటిఎఫ్ పోరాటం చేపట్టింది. ఇందులో భాగంగా ఎఆర్ఓ కార్యాలయంలో కూడా మెమోరాండం అందజేశారు. కార్యక్రమంలో యుటిఎఫ్ మండల అధ్యక్షుడు వెంకన్న, జనరల్ సెక్రటరీ యుగేందర్, సిపిఎస్ మండల అధ్యక్షుడు హెబ్రీ, సత్యజోత్, డిటిఎఫ్ ఆడిట్ కన్వీనర్ సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మా ఇంటికి ఫోన్ చేయండి అన్నా.. మృతికి ముందు బీటెక్ విద్యార్థిని ఆవేదన



**చట్టం, షాద్ నగర్ ప్రతినిధి :** "అన్నా... మా ఇంటికి ఫోన్ చేయండి... నన్ను కాపాడండి..." - ప్రాణాలు విడిచే సమయంలో ఒక చిన్నారిలా ఏడ్చిన బీటెక్ విద్యార్థిని ఆవేదన అందరినీ కలిచివేసింది. నొప్పి తాళలేక విలవిలలాడుతూ చివరి శ్వాసలో తండ్రి ఫోన్ నెంబరును చెప్పిన ఆ యువతి మరికొన్ని క్షణాల్లోనే ప్రాణాలు కోల్పోయింది. తన కళ్లముందే తండ్రి మృతి చెందిన దృశ్యాన్ని చూసిన ఆమె బాధనూ, ఆర్తినీ ఆ మార్గం దాటి వెళ్తున్న ఎవ్వరూ మరిచిపోలేరు. శనివారం ఉదయం రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ చౌరస్తాలో జరిగిన ఈ ఘోర ప్రమాదం తండ్రీకూతుళ్లను బలితీసుకుంది. స్థానికంగా నివసిస్తున్న మచ్చేందర్ అనే వ్యక్తి, తన కుమార్తె మైత్రిను కాలేజీకి తీసుకెళ్లేందుకు బైక్‌పై బయలుదేరాడు. అయితే షాద్‌నగర్ చౌరస్తా వద్దకు రాగానే ఓ భారీ ట్యాంకర్ అతి వేగంగా వచ్చి వారిని ఢీకొట్టింది. ఘటన స్థలంలోనే తండ్రి మచ్చేందర్ ప్రాణాలు విడిచాడు. ఇక మైత్రి బైక్ నుంచి పడి లారీ టైర్ల మధ్యలో ఇరుక్కుపోయింది. తీవ్రంగా గాయపడిన ఆమె, బయటకు రాలేని స్థితిలో వేదనతో తండ్రీ మృతదేహాన్ని చూస్తూ కంటతడి పెట్టింది. అదే సమయంలో చేతిలో ఉన్న ఫోన్‌ను బయటకు తీసి అక్కడున్న వారిని అడిగింది .అన్నా, మా ఇంటికి ఫోన్ చేయండి...చుట్టూ గుమిగూడిన స్థానికులు ఆమె ఆఖరి మాటలు విన్నాక ఒక్కసారిగా తలుక్కుమన్నారు. ఇంకెక్కువ చేయలేకపోయారు. గాయాలు తీవ్రంగా ఉండటంతో కొద్దిసేపటికే మైత్రి కూడా తుదిశ్వాస విడిచింది.ఈ ప్రమాదం అక్కడున్నవారిని ఎంతగానో కలిచివేసింది. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాలను పోస్టుమార్టంకు తరలించారు. ఈ ఘటనతో షాద్‌నగర్‌లో విషాదం అలుముకుంది. మృతుల స్వగ్రామం శోక సంద్రంలో మునిగిపోయింది.

## ధర్పల్లి ప్రధాన రోడ్డు గుంతలకు తాత్కాలిక మరమ్మతు



**చట్టం ధర్పల్లి:** ధర్పల్లి మండల కేంద్రంలోని జిల్లా కేంద్రానికి వెళ్లే ప్రధాన రహదారిపై పెద్దమ్మ ఆలయ సమీపంలో భారీ గుంతలు పడి వర్షానికి నీళ్లు నిండి వాహనదారులు తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొంటున్న నేపథ్యంలో శనివారం ధర్పల్లి తాసిల్దార్ శాంతా, ఎంపీడీవో లక్ష్మారెడ్డి, ఎంపీ ఓ రాజేష్,ఆర్ అండ్ బి ఏ ఈ గంగాధర్ ఆర్ఐ రాజేశ్వర్ ,తదితరులు రోడ్డును పరిశీలించి రోడ్డుపై నీటిని తొలగింపజేసి కాంక్రీట్ సిమెంట్ తో తాత్కాలిక మరమ్మత్తుగా గుంతలను చదును చేశారు. త్వరలో ఈ రోడ్డు పోయిన ఉన్న గుంతలన్నీ పూజ చేసే పనులు జరుగుతాయని ఏఈ గంగాధర తెలిపారు.

## ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగ కలిసిన ధర్పల్లి వి డి సి సభ్యులు




**చట్టం ధర్పల్లి:** ఇటీవల నూతనంగా ఏర్పడ్డ ధర్పల్లి గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిన్న బాలరాజ్ ఆధ్వర్యంలో శనివారం రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డిని జిల్లా కేంద్రంలోని ఆయన స్వగృహంలో కలిసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. నూతనంగా ఏర్పడ్డ వీడీసీ కమిటీ సభ్యులను ఎమ్మెల్యే అభినందించారు. ధర్పల్లి మండల కేంద్రంలోని గ్రామదేవతల వద్దకు వెళ్లడానికి సిసి రోడ్డు మంజూరు చేయాలని, ఆ మార్గంలో లైట్లు ఏర్పాటు చేయాలని, వారు ఎమ్మెల్యేను కోరారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించినట్లు వీడీసీ చైర్మన్ గంగాధర్ తెలిపారు. కాంగ్రెస్ నాయకులు ధర్పల్లి సింగల్ విండో చైర్మన్ చిన్నారెడ్డి, ch. శ్రీనివాస్, జీయర్ గంగారెడ్డి మల్లయుల గంగాram, Kishan Srinivas గ్రామ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## డబ్బులు రాకుంటే బతికేది ఎట్లా..?



**చట్టం న్యూస్ జహీరాబాద్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గతంలో నిర్వహించిన కుల గణ సర్వే, మరియు అసెంబ్లీ ఎన్నికల్లో మెప్మా ఆర్పీలతో విధులు నిర్వహించి ఇప్పటి వరకు డబ్బులు చెల్లించలేదని సంగారెడ్డి జిల్లా మెప్మా ఆర్పీ లు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆర్పీలు శనివారం స్థానిక ఆర్డీఓ కార్యాలయం సిబ్బంది అధికారికి వినతిపత్రం సమర్పించారు. అనంతరం ఆర్పీలు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం గతంలో నిర్వహించిన కులగణ సర్వే సందర్భంగా మేము 11 నవంబర్ 2024 నుండి 10 డిసెంబర్ 2024 వరకు, ఒక నెల ఇంటింటికి వెళ్ళి సర్వేలు నిర్వహించమన్నారు. దీనికి సంభందించి రాష్ట్ర ప్రభుత్వం మాకు మాకు 1 ఇబి కి రూ. 10,000 రూపాయలు చొప్పున చెల్లిస్తామని తెలిపిన ఆదేశాల మేరకు మేము సర్వే డ్యూటీ నిర్వహించామని తెలిపారు. అదేవిధంగా అప్పుడు ఒక్కొక్క ఆర్పీ 2 ఇబి లు కూడ చేయడం జరిగిందని వారు పేర్కొన్నారు. మేము కుల గణ సర్వేలు నిర్వహించి 7 నెలలు అయిన ఇంతవరకు మాకు దానికి సంభందిన డబ్బులు ఇంతవరకు ప్రభుత్వం చెల్లించలేదు. ఇట్టి విషయమై మేము మా పై అధికారులకు ఎన్నో సార్లు విన్నవించుకొన్న వారి వద్ద నుండి ఎలాంటి సమాధానం రావటం లేదు. అదేవిధంగా అసెంబ్లీ ఎన్నికల్లో మేము నిర్వహించిన డబ్బులు గత ఆర్డీఓ ఇస్తామని తెలిపి ఇంతవరకు ఇవ్వలేదని కూడా ఆవేదన వ్యక్తం చేశారు. మాకు రావలిసిన కులగణ సర్వే, అసెంబ్లీ ఎన్నికల్లో నిర్వహించిన డ్యూటీ డబ్బులు ఇప్పించలగలరని వారు కోరడం జరిగింది..

## కార్గిల్ విజయ్ దివస్: అమరవీరులకు అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ నివాళులు



**చట్టం ఇందూరు :** కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా ఇందూర్ నగరం ఎల్లమ్మ గుట్ట చౌరస్తాలోని కార్గిల్ స్మారక స్తూపాన్ని నిజామాబాద్ అర్బన్ శాసనసభ్యులు ధన్‌పాల్ సూర్యనారాయణ సందర్శించి, యుద్ధంలో ప్రాణత్యాగం చేసిన వీర జవాన్లకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధన్‌పాల్ మాట్లాడుతూ దేశ భద్రత కోసం తమ ప్రాణాలను అర్పించిన అమర జవాన్లు భారత దేశ గౌరవాన్ని సమున్నతంగా నిలబెట్టారని, వారి త్యాగాలను ఎప్పటికీ మరచిపోలేమని ఉద్ఘాటించారు. దేశ యువతలో దేశభక్తి, సమర్పణ భావనను పెంపొందించడానికి కార్గిల్ విజయ్ దివస్ ఒక స్ఫూర్తిదాయక ఘట్టంగా నిలుస్తుందని పేర్కొన్నారు. భారత భూభాగం నుండి కాశ్మీర్‌ను వేరు చేయాలనే ఉద్దేశంతో పాకిస్తాన్ కార్గిల్ జిల్లా పర్వతాలను ఆక్రమించగా, భారత సైన్యం ఆపరేషన్ విజయ్ పేరుతో దానిని తిప్పికొట్టిందని, మన సైనికులు చూపిన వీరత్వానికి గుర్తుగా కార్గిల్ విజయ్ దివస్‌ను జరుపుకుంటున్నామని ఆయన గుర్తు చేశారు. పార్టీలు, అధికారం వస్తుంటాయి పోతుంటాయి కానీ దేశ భద్రతే ముఖ్యమని భావించి ఆనాడు అటల్ బిహారీ వాజ్‌పేయి తీసుకున్న నిర్ణయం పాకిస్తాన్‌కు ఒక హెచ్చరికగా మారిందని ధన్‌పాల్ అన్నారు.

## త్రిశక్తి మాత ఆలయంలో లక్ష పుష్పార్చన



**చట్టం కోరుట్ల :** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని ఝాన్సీ రోడ్ లో గల గణేశ నవదుర్గా మండలి ఆధ్వర్యంలో శ్రీ త్రిశక్తి మాత ఆలయంలో శుక్రవారం రాత్రి శ్రావణమాసం మొదటి శుక్రవారం సందర్భంగా లక్ష పుష్పార్చన కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని, అమ్మవారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం లక్ష పుష్పార్చన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గణేశ నవదుర్గా మండలి అధ్యక్షులు కటుకం గణేష్ మాట్లాడుతూ శ్రావణమాసం మహిళలకు అతి పవిత్రమైన మాసంగా పిలవబడుతుందని, అందులో భాగంగానే శ్రావణమాసం మొదటి శుక్రవారం సందర్భంగా ఆలయంలో లలిత సహస్రనామ పారాయణం నిర్వహించి, అనంతరం లక్ష పుష్పార్చన కార్యక్రమం చేపట్టడం జరిగిందని ఆయన తెలిపారు. దేవతలకు అత్యంత ప్రీతికరమైన మాసం. లక్ష్మీదేవి ఎంతో ఇష్టమైన ఈ మాసంలో ప్రతిరోజు ఉదయం, సాయంత్రం దీపారాధన చేయడం వల్ల దీర్ఘ సుమంగళి ప్రాప్తంతో పాటు అష్ట ఐశ్వర్యాలు కలుగుతాయని పెద్దగా ఉవాచ తిథిలతో కూడా సంబంధం లేకుండా అష్టమి, నవమి, అమావాస్య రోజుల్లో కూడా పూజలు, పండుగలు చేసే మాసం ఈ శ్రావణమాసం మాత్రమే. అందుకే దీన్ని అత్యంత శుభప్రదమైన మాసంగా భావిస్తారు. ఈ శ్రావణమాసంలో శివకేశవులను నిష్టతో అత్యంత భక్తి శ్రద్ధలతో పూజిస్తారని కటుకం గణేష్ అన్నారు. శ్రావణ సోమవారం, శ్రావణ మంగళవారం, శ్రావణ శుక్రవారం, శ్రావణ శనివారం ఇలా ఈ మాసంలో ప్రతిరోజు విశిష్టతతో కూడుకున్నదే. ఈ మాసంలో చేసే పూజలు విశేషమైన ఫలితాలు ఇస్తాయని భక్తుల నమ్మకం.ఈ శ్రావణమాసంలోనే వ్రతాలు, నోములు, ఉపవాసాలు పూజలు ఆచరిస్తారు. అందుకే ఈ మాసాన్ని ఆధ్యాత్మిక మాసం అని కూడా అంటారని కటుకం గణేష్ వివరించారు.అంతేకాకుండా శ్రావణమాసం మహిళలకు ఎంతో ప్రీతికరమైన పవిత్రమైన మాసం. ఎందుకంటే మహిళలు చేసే వ్రతాలు ఈ నెలలో ఎక్కువగా ఉంటాయి. అందుకే ఈ నెలను వ్రతాల మాసం అని, సౌభాగ్యాన్ని అందించే మాసమని పెద్దలు చెబుతారని ఆయన పేర్కొన్నారు. ఆలయానికి విచ్చేసిన భక్తుల సౌకర్యార్థం ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని కటుకం గణేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గణేశ నవదుర్గా మండలి అధ్యక్షులు కటుకం గణేష్, ప్రధాన కార్యదర్శి గజ్జెల శంకర్, కోశాధికారి అడువాల ప్రభాకర్, సభ్యులు గాజుల రమేష్, లక్కంపల్లి విజయ్, చింతకింది సత్యానారాయణ, కార్తీక్, ఆలయ అర్చకులు శివ తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతంగా ముగిసిన పెద్దపల్లి జిల్లా కేంద్రంలో వికలాంగుల సన్నాహక సభ



**చట్టం రామగుండం:** ఈ యొక్క సభకు పెద్దపల్లి జిల్లా, పలు మండలాల నుండి వేలాదిగా వికలాంగులు హాజరవడంతో పెద్దపల్లి లోని మీటింగ్ హాల్ కిక్కిరిసిపోయింది. ఈ యొక్క కార్యక్రమానికి వికలాంగుల సంఘం పెద్దపల్లి జిల్లా, రాష్ట్ర నాయకురాలు సంతోషారెడ్డి, అంగజాల మల్లయ్య, బైరి సుధాకర్, బొద్దుల సుమన్. ఆధ్వర్యంలో ఈ కార్యక్రమంలో వికలాంగులను ఆసరా పింఛన్దారులను ఉద్దేశించి మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ... ఆగస్టు మొదటి వారంలోనే మాట ఇచ్చిన ప్రకారం వికలాంగులకు 6000 / కండరాల క్షీణత ఉన్న వాళ్లకు 15000/ వృద్ధులు, ఒంటరి మహిళ, నేత, గీత, డయాలసిస్, మరియు ఇతర పింఛన్ దారులకు 4000/ వేయాలని లేనిపక్షంలో హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో ఆగస్టు 13న జరగబోయే మహా సింహ గర్జన సభను ప్రతి గ్రామంలో నుండి వికలాంగులు, వృద్ధులు, వితంతువులు, గీత, నేత కార్మికులు, ఆసరా పెన్షన్ దారులు, మొత్తం పెద్ద ఎత్తున పాల్గొని ప్రభుత్వాన్ని ఎండ కడతామని హెచ్చరించారు. ఒకవేళ ఆగస్టు మొదటి వారంలో పెన్షన్లు పడని పక్షంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పదవి వదులుకోవాలని పత్రికా ముఖంగా ఆయన అన్నారు. ప్రభుత్వం వద్ద మీకు జీతం డబ్బులు ఉంటాయి. మీ మంత్రులకు ఉంటాయి. రైతుబంధుకు ఉంటాయి. రైతు రుణమాఫీ చేస్తారు. అందాల పోటీలు నిర్వహించుటకు కోట్ల రూపాయలు ఖర్చు చేస్తారు. కానీ వీళ్లకు పెన్షన్లు ఇవ్వడానికి మాత్రం ప్రభుత్వం వద్ద డబ్బులు ఉండవు ఇదేనా వికలాంగుల సమాజానికి మీరు ఇస్తున్న గౌరవం. మా ఓట్లు మాత్రం మీకు కావాలి కానీ మమ్మల్ని పట్టించుకోరు. ఇప్పటికైనా మా డిమాండ్లు అన్ని ఒప్పుకోని పక్షంలో జరగబోయే పరిణామాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లాలోని వికలాంగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మద్యం శాఖకు మంత్రి ఉన్నాడు... కానీ విద్యాశాఖకు ఎందుకు లేదు?



**చట్టం, షాద్ నగర్ ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం 18 నెలల పాలనలో హానికర మద్యం కోసం ప్రత్యేక మంత్రిని నియమించినప్పటికీ, విద్యార్థుల భవిష్యత్తు కోసం మాత్రం ప్రత్యేక మంత్రిని నియమించకపోవడం సిగ్గు చేటని ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి ఆకాశ్ నాయక్ ఆరోపించారు.విద్యారంగాన్ని పట్టించుకోని విధానం, ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలులో నిర్లక్ష్యం ఆవేదన కలిగిస్తున్నదని తెలిపారు. పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలు విడుదలకాక, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. నిధులేవని చదువులపై చేతులు ఊపుతున్న ప్రభుత్వం, మంత్రులు హెలికాఫ్టర్లలో తిరిగేందుకు ఖర్చు పెట్టడాన్ని తీవ్రంగా విమర్శించారు.గురుకులాల్లో ఫుడ్ పాయిజన్ కేసులు పెరిగిపోతున్నప్పటికీ, ప్రభుత్వం వాటిపై స్పందించడం లేదని, విద్యార్థుల ఆరోగ్యాన్ని సైతం పట్టించుకోవడం లేదని ఆకాశ్ నాయక్ ఆవేదన వ్యక్తం చేశారు. విద్యారంగానికి ప్రత్యేక మంత్రిని నియమించకపోవడమే ప్రభుత్వ నిస్సత్తువకు నిదర్శనమని పేర్కొన్నారు.విద్యార్థుల సంక్షేమంపై ప్రభుత్వానికి శ్రద్ధ లేదు. మద్యం అమ్మకాల మీద ఉన్న శ్రద్ధ, విద్యావ్యవస్థ పట్ల కనబర్చితేనేగానీ మార్పు సాధ్యపడదన్నారు.ప్రభుత్వ హామీల్లో విద్యార్థులకు ఎలక్ట్రిక్ స్కూటీలు, ల్యాప్‌టాప్‌లు ఇవ్వాలని చెప్పిన సీఎం ఇప్పటి వరకూ వాటిని ఇవ్వకపోవడాన్ని ప్రశ్నించారు. అలాగే, ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజు దోపిడీ అడ్డుకునేందుకు ప్రభుత్వం చట్టాలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు.ఆర్టీసీ బస్సు చార్జీలు పెంచి విద్యార్థులపై భారం మోపడం దారుణమని, విద్యార్థులకు ఉచిత రవాణా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.వారంలోగా ఫీజు బకాయిలు విడుదల చేయకపోతే, విద్యార్థి సంఘాలతో కలిసి ప్రభుత్వాన్ని మేల్కొలిపే మిలిటెంట్ ఉద్యమాలు చేపడతామని ఆకాశ్ నాయక్ హెచ్చరించారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేసిన ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి



**చట్టం న్యూస్, శివ్వంపేట :** మెదక్ జిల్లా శివ్వంపేట మండల కేంద్రానికి చెందిన బాధిత మహిళ కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతగానో దోహద పడింది. వివరాలు ఈ విధంగా ఉన్నాయి.శివ్వంపేట మండల కేంద్రానికి చెందిన పిట్ల రాధిక, చాలా రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతుంది. ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి నుండి లక్ష పదివేల రూపాయలు మంజూరు అయ్యాయి. స్థానిక జడ్పిటిసి సభ్యులు పబ్బ మహేష్ గుప్తా, సహకారంతో మంజూరి అయిన సీఎంఆర్ఎఫ్ చెక్కును నర్సాపూర్ శాసనసభ్యులు సునీత లక్ష్మారెడ్డి, చేతుల మీదుగా శనివారం నాడు బాధిత కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే వాకిటి సునీతా లక్ష్మారెడ్డి, మాజీ జెడ్పిటిసి సభ్యులు పబ్బా మహేష్ గుప్తా,కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శివ్వంపేట మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్, పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు ముద్ద గళ్ళ లక్ష్మీనరసయ్య, సీనియర్ నాయకులు వంజరి కొండల్, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు రవి నాయక్ తదితరులు ఉన్నారు.

## కార్గిల్ అమరవీరుల త్యాగం దేశభక్తికి ప్రతీక: న్యాయవాద పరిషత్ నివాళులు



**చట్టం నిజామాబాద్ :** కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా భారత జవాన్ల పరాక్రమం, ధైర్యం, దేశభక్తికి ప్రతీక అని న్యాయవాద పరిషత్ పేర్కొంది. శనివారం నగరంలోని ఎల్లమ్మ గుట్ట చౌరస్తాలో గల కార్గిల్ అమరవీరుల స్థూపానికి న్యాయవాద పరిషత్ ఆధ్వర్యంలో న్యాయవాదులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మల్లెపూల జగన్మోహన్ గౌడ్ మాట్లాడుతూ, 1999లో జమ్మూ కాశ్మీర్‌లోని లడఖ్, కార్గిల్ జిల్లా పర్వత ప్రాంతాలను పాకిస్తాన్ సైన్యం ఆక్రమించడాన్ని భారత సైనిక జవాన్లు తమ ధైర్యసాహసాలతో సమర్థవంతంగా తిప్పికొట్టి విజయం సాధించారని గుర్తు చేశారు. మాతృభూమి కోసం భారత వీర జవాన్లు చేసిన ప్రాణ త్యాగం పరాక్రమానికి, ధైర్యానికి, దేశభక్తికి నిదర్శనమన్నారు. నేటి యువత జవాన్ల దేశభక్తి, ధైర్యసాహసాలను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు రాజ్ కుమార్, సుబేదార్ మాణిక్ రాజు, వెంకటరమణ గౌడ్, చిన్న నాయక్, చుక్కాపట్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్ పట్ల బిజెపి స్పష్ట వైఖరిని ప్రకటించాలి



**చట్టం కోరుట్ల :** బీసీ రిజర్వేషన్ పట్ల బిజెపి తన స్పష్టమైన వైఖరిని తెలియజేయాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు విజ్ఞప్తి చేశారు. శనివారం నాడు ఆయన హైదరాబాదులోని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర కార్యాలయం నుంచి విడుదల చేసిన పత్రిక ప్రకటనలో...బీసీ రిజర్వేషన్ల గురించి బీజేపీ నాయకులు తలో మాట తలో విధంగా ప్రకటిస్తున్నారని తెలంగాణకు చెందిన ఒక బిజెపి ఎంపీ కాంగ్రెస్ పార్టీ వాళ్లు మంత్రి పదవుల్లో కూడా రిజర్వేషన్ ఇవ్వాలని కోరుతాడు.... రాష్ట్ర అధ్యక్షుడు షెడ్యూల్ నైన్ లో చేర్చడం సాధ్యం కాదని ప్రకటిస్తాడు.... కేంద్రమంత్రి ముస్లింలకు వ్యతిరేకంగా మాట్లాడుతాడు... ఇలా తలో రకంగా మాట్లాడడం ఏ పార్టీలోను లేదని తమది క్రమశిక్షణ గల పార్టీ అని స్వయం ప్రకటిత క్రమశిక్షణ గల పార్టీలో ఉన్నవారు తలో విధంగా మాట్లాడడం సమంజసమేనా అని ఆయన ప్రశ్నించారు. అసలు బీసీ రిజర్వేషన్ పట్ల బిజెపికున్న స్టాండ్ ఏమిటో దేశ ప్రజలకు ముఖ్యంగా తెలంగాణ ప్రజలకు తెలియజేయాలని, తెలంగాణలో 42 శాతం స్థానిక సంస్థలకు రిజర్వేషన్ ఇవ్వకుండా ఎన్నికల నిర్వహించడం ఎవరితరం కాదని ఆయన స్పష్టం చేశారు. గతంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం రైతాంగానికి ఒరేయ్ తాళ్లు వేసే నల్ల చట్టాల విషయంలో మడమ తిప్పారని ఇటీవల కాలంలో పాకిస్తాన్తో యుద్ధం విషయంలో ఆర్భాటంగా యుద్ధం ప్రకటించి ట్రంపు (కంపు) ఆదేశాలతో యుద్ధానికి గుడ్ బాయ్ చెప్పారని, బీసీ కుల గణన చేయకుండా 11 సంవత్సరాలు తప్పించుకు తిరుగుతూ దేశవ్యాప్తంగా లేచిన బీసీ ఉద్యమాలకు తలొగ్గి బీసీ కుల గణనకు ఆర్డినెన్స్ జారీ చేశారని అలాగే ఇప్పుడు కూడా షెడ్యూల్ లైన్లో చేర్చకుండా తప్పించుకోలేరని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## నూతన రేషన్ కార్డులతో పేద ప్రజలకు ఎంతో మేలు




**చట్టం, నిర్మల్ ప్రతినిధి :** నూతన రేషన్ కార్డుల పంపిణీతో ప్రభుత్వ పథకాలు అన్ని పేదలందరికీ మరింత మెరుగ్గా అందుతాయని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. శనివారం పెంబి మండలంలోని రైతువేదికలో పలువురు అర్హులకు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాల ప్రత్యేక అధికారి హరికిరణ్, ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మా బొజ్జు పటేల్ తో కలిసి నూతన రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నూతన రేషన్ కార్డులతో పేదలకు ఎంతగానో లాభం కలుగుతుందని తెలిపారు. నూతన రేషన్ కార్డుల జారీ, కార్డుల్లో మార్పులు, చేర్పులు నిరంతర ప్రక్రియ అని అన్నారు. ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ మాట్లాడుతూ, పేదలకు అందరికి సన్న బియ్యం అందించాలన్న ఉద్దేశ్యంతో నూతన రేషన్ కార్డుల పంపిణీకి ప్రభుత్వ శ్రీకారం చుట్టింది అని చెప్పారు. పేదలందరికీ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం అని తెలిపారు. ఈ నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ




**చట్టం, నిర్మల్ ప్రతినిధి :** నిర్మల్ పట్టణం, తోపాటు శనివారం నియోజకవర్గంలోని నిర్మల్ రూరల్, సోన్, మామడ, లక్ష్మణ చందా, సారంగాపూర్, దిలవార్ పూర్, నర్సాపూర్ మండలాలకు చెందిన 52 మంది లబ్ధిదారులకు రూ. 12,50,000/ (పన్నెండు లక్షల యాభైవేల రూపాయల) చెక్కులను బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి, నిర్మల్ మండల పరిషత్ మాజీ అధ్యక్షులు వి సత్యనారాయణ గౌడ్, మండల అధ్యక్షులు, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి ముగ్గురు గైనకాలజిస్టులు

- ఎమ్మెల్యే మదన్మోహన్ చొరవతో వైద్యుల కొరతకు తెరదించిన తుది పరిష్కారం
- జిల్లా అధికారుల ప్రాంప్ట్ చర్య – డిప్యుటేషన్ పై ముగ్గురు గైనకాలజిస్టులు నియమింపు
- ముగ్గురు స్త్రీరోగ నిపుణుల నియామకంతో ప్రభుత్వ దవాఖానకు కొత్త ఊపిరి
- గర్భిణీ స్త్రీలకు ఇకపై మరింత మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి
- ఎల్లారెడ్డి ప్రజల కోసం ఎమ్మెల్యే మదన్ మోహన్ నిరంతర కృషి ఫలితంగా కీలక నిర్ణయం




**చట్టం, ఎల్లారెడ్డి :** ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్మోహన్ చొరవతో ఎల్లారెడ్డి మండల ప్రభుత్వ ఆసుపత్రిలో ముగ్గురు గైనకాలజిస్టులు సేవలందించనున్నారు. చాలా కాలంగా గైనకాలజిస్టుల కొరత సమస్యకు పరిష్కారం లభించింది. ప్రజారోగ్యం మెరుగుపడే దిశగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం సుదీర్ఘ దృష్టితో ముందడుగు వేస్తోంది. ఇందులో భాగంగా, ముఖ్యంగా మహిళల ఆరోగ్యాన్ని, గర్భిణీ స్త్రీలు ఎదుర్కొంటున్న సవాళ్లను దృష్టిలో పెట్టుకొని, ఎల్లారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలో గైనకాలజిస్టుల కొరతను తీర్చే చర్యలు చేపట్టబడ్డాయి. గత కొన్ని నెలలుగా ఎల్లారెడ్డి ప్రాంతంలోని మహిళలు గైనకాలజీ సంబంధిత వైద్యం కోసం దూర ప్రాంతాల ఆసుపత్రులపై ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడిన నేపథ్యంలో, ఈ సమస్యపై నియోజకవర్గ శాసనసభ్యులు మదన్ మోహన్ రావు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. ఇటీవల జిల్లా అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో గర్భిణీ స్త్రీలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తీవ్రంగా ప్రస్తావించిన ఎమ్మెల్యే మదన్మోహన్, వెంటనే గైనకాలజిస్టుల నియామకం చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ మరియు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు స్పందించి, కామారెడ్డి జిల్లా పరిధిలోని ఇతర ఆసుపత్రుల్లో విధులు నిర్వహిస్తున్న ముగ్గురు CASS (OBG) గైనకాలజిస్టులను, ఎల్లారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తాత్కాలిక డిప్యుటేషన్ పద్ధతిలో నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఉత్తర్వులు తెలంగాణ వైద్య విధాన పరిషత్ (TVVP) నుండి జూలై 23, 2025 న విడుదలయ్యాయి. ముగ్గురు గైనకాలజిస్టులు CASS (OBG) CHC డాక్టర్లు ముగ్గురు గైనకాలజిస్టులు సేవలందించారన్నారు. డా. సరిత దోమకొండ, ప్రతి సోమవారం మరియు మంగళవారం, అలాగే డా. పిట్లవార్ స్వప్నాలి, మద్నూర్ ప్రతి బుధవారం, గురువారం, డా. ఎక్లారే కపిల్ శివరాజ్ మద్నూర్ ప్రతి శుక్రవారం మరియు శనివారం ఈ విధంగా వారానికి ఆరు రోజులు గైనకాలజీ వైద్య సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవడం విశేషం. ఈ నిర్ణయం వల్ల ఎల్లారెడ్డి మండల పరిధిలోని గర్భిణీ స్త్రీలకు సమయానుకూలంగా, అధునాతన వైద్య సలహాలు, పరీక్షలు, అవసరమైన చికిత్సలు సులభంగా అందేలా మారుతుంది. ఇది స్థానిక ప్రజలకు గొప్ప ఊరట కలిగించే పరిణామంగా అభివర్ణించవచ్చు. ఈ సందర్భంగా ప్రజలు ఎమ్మెల్యే మదన్ మోహన్ కు కృతజ్ఞతలు తెలుపుతూ, ఈ నిర్ణయం తమ ఆరోగ్య భద్రతకు తోడ్పడే చరిత్రాత్మక చర్యగా అభివర్ణిస్తున్నారు. ప్రజల ఆరోగ్యమే ప్రథమ లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వ ఎమ్మెల్యే మదన్మోహన్ హయాంలో ఆరోగ్య రంగం బలోపేతం అవుతోందనీ పలువురు అభిప్రాయపడుతున్నారు.

## ఆదుకున్న లీల గ్రూప్ చైర్మన్ మోహన్



**చట్టం రామాయంపేట :** శంకరంపేట మండలం సూరారం గ్రామంలో ఉన్నటువంటి పూరి గుడిసెలు ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షానికి తట్టుకోలేక ఉరుస్తుండడంతో ఇట్టి సమాచారాన్ని తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకుడు లీలా గ్రూప్ చైర్మన్ డాక్టర్ మోహన్ నాయక్ ఈరోజు వారి గ్రామానికి వెళ్లి 5000 ఆర్థిక సహాయంతో పాటు టాపర్లను ఇచ్చి దగ్గరుండి వేయించారు. ఈ కార్యక్రమంలో సూరారం తాజా మాజీ సర్పంచ్ నీరజ పవన్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్టి అధ్యక్షుడు అశోక్ నాయక్, ముదిరాజ్ సంఘం మాజీ అధ్యక్షుడు బక్కన్న గారి రమేష్, ప్రైమరీ స్కూల్ మాజీ చైర్మన్ ముత్యాలు, మాజీ వార్డ్ మెంబర్ దుర్గయ్య, వెంకటి, లంబాడి రాము, లంబాడి రవి, లంబాడీ పీరియ, సత్తయ్య, లంబాడి దేవి, తదితర కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

**ఖాజపూర్‌లో**

శంకరంపేట మండలం ఖాజాపూర్ తండాకు చెందిన ధరావత్ జగన్ తండ్రి ధరావత్ అంబరియ గత కొద్ది రోజుల నుండి అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. వారు ఆకస్మాత్తుగా మరణించారు. ఇట్టి విషయాన్ని తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకుడు లీలా గ్రూప్ చైర్మన్ డాక్టర్ మోహన్ నాయక్ ఈరోజు వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు లీలా గ్రూప్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ నాయకులు హరిశంకర్ గౌడ్‌ను సన్మానించిన ఆవుల రాజిరెడ్డి



**చట్టం న్యూస్, శివ్వంపేట :** మెదక్ జిల్లా శివ్వంపేట మండల కేంద్రానికి చెందిన సీనియర్ రాజకీయ నాయకులు పెద్దగొని హరి శంకర్ గౌడ్ ను టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి శనివారం నాడు మండల కేంద్రమైన శివ్వంపేట లోని స్థానిక మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా సగృహంలో ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి, వైస్ చైర్మన్ నాయిని వేణుగోపాల్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి సభ్యులు లక్ష్మీకాంతరావు, నియోజకవర్గ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కమలా పుల్ సింగ్, పార్టీ సీనియర్ నాయకులు పి, మాధవరెడ్డి, నవీన్ గుప్తా, పి, సుధీర్ రెడ్డి, భానూరి నారా గౌడ్, భావనగారి శ్రీనివాస్, పుట్ట మహేందర్, బుర్ర మురళి గౌడ్, పెద్దపులి సతీష్, వారాల గణేష్, గడ్డమీది కృష్ణ గౌడ్, కమలయ్య గారి వెంకటేష్, ఇసారపు రాజు గౌడ్, శ్రీనివాస్ గౌడ్, ప్రభు లింగం గౌడ్, మెతుకు మల్లేష్, దావూద్, దానబోయిన కృష్ణ, వంజరి గౌరీ శంకర్, సోను, వర్రె మహేష్, వర్రే కార్తిక్, లస్కరి ఆంజనేయులు, తదితరులు ఉన్నారు.

## చలో సిద్ధిపేట నినాదంతో వాల్ పోస్టర్ల ఆవిష్కరణ



**చట్టం, ఎల్లారెడ్డి :** తెలంగాణ భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దరిపల్లి చంద్రన్న పిలుపు మేరకు జూలై 28వ తారీకు సిద్ధిపేట జిల్లాలో రాష్ట్రస్థాయి మహాసభ నిర్వహించనున్న విషయం తెలిసిందే. ఈ మహాసభకు ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్మిక శాఖ మంత్రివర్యులు వివేక్ వెంకట స్వామి విచ్చేయనున్నారు. ఈ సభ ద్వారా భవన నిర్మాణ రంగ కార్మికుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు పెద్ద సంఖ్యలో కార్మికులను తరలించాల్సిన అవసరం ఉందని నేతలు తెలిపారు. ఈ నేపథ్యంలో శనివారం ఎల్లారెడ్డి మండల కేంద్రంలో భవన నిర్మాణ కార్మిక సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మర్లు సాయిబాబు ఆధ్వర్యంలో చలో సిద్దిపేట వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత ప్రభుత్వాలు కార్మికుల పట్ల నిర్లక్ష్యం వహించాయని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతే కార్మిక శాఖ మంత్రిని నియమించడం సాధ్యమైందని తెలిపారు. రాష్ట్ర అధ్యక్షులు చంద్రన్న మంత్రివర్యులతో కలిసి కార్మిక హక్కుల కోసం మహాసభను ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఈ సభను విజయవంతం చేయడానికి ప్రతి కార్మికుడు ఒక సైనికుడిగా పని చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు గ్రామ స్థాయిలోకి వెళ్లి ప్రతి కార్మికునికి సమాచారం అందించాలని కోరారు. 1996లో అమలులోకి వచ్చిన కార్మిక చట్టం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ హయాంలోనే తెచ్చినదని గుర్తుచేశారు. ఆ స్ఫూర్తితోనే ఈ రోజు రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి గౌరవ రేవంత్ రెడ్డి నేతృత్వంలో కార్మికులకు పూర్తి న్యాయం చేయగలదని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్మిక సంఘం అధ్యక్షుడు మార్లు సాయిబాబా, ఉపాధ్యక్షులు సాయిలు, కోశాధికారి లక్ష్మణ్, ప్రచార కార్యదర్శి కరీం, మాజీ నేతలు చందర్, శివాజీ, సంజీవులు, మైసయ్య తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అమలు ఇంకెన్నాళ్లకు



**చట్టం భూపాలపల్లి ప్రతినిధి :** రాష్ట్రంలో వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మఆత్మీయ భరోసా పథకం ప్రవేశపెట్టి సంవత్సరానికి రూ. 12 వేలు ఇస్తామని ఎన్నికల ముందు చేసిన వాగ్దానాన్ని ఇంకెన్నడు అమలుపరుస్తారని భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యుడు తాటిపాముల వెంకట్రాములు ఒక ప్రకటనలో ప్రశ్నించారు. ఈ పథకం అమలు కోసం నిరుపేదలైన వ్యవసాయ కూలీలు లక్షలాదిమంది వేయికళ్లతో ఎదురుచూస్తున్నారని కానీ ప్రభుత్వం వీరి ఎడల నిర్లక్ష్యంగా వ్యవహరించడం క్షమించరానిదన్నారు. ఎన్నికల ముందు పేదలకు అనేకవాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం వాగ్దానాలను విస్మరించడమంటే పేదలకు ద్రోహంచేయడమేనన్నారు. వ్యవసాయ కార్మికులు, ఉపాధి కూలీలు ఎస్సీ ఎస్టీ, బిసి బడుగు బలహీన వర్గాలకు చెందిన వారేనని సమాజంలో ఆర్థికంగా అనేక ఇబ్బందులతో దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న వారేనని అలాంటి వారి విషయంలోతక్షణమే స్పందించి ఇందిరమ్మ ఆత్మీయ భరోస పథకాన్ని అమలు జరిపి ప్రతి వ్యవసాయ కార్మిక కుటుంబానికి రూ.12 వేలు తక్షణమే ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. మహిళలకు ఇస్తామన్న నెలకు 2500 రూపాయలు ఇంకెన్నడు ఇస్తారన్నారు. వృద్ధాప్య, వితంతు ,వికలాంగుల, చేనేత, గీత తదితరులు లక్షలాదిమంది పెన్షన్ల కోసం దరఖాస్తులు పెట్టుకొని ఏళ్లు గడుస్తున్నా మంజూరి చేయకపోవడం దుర్మార్గమన్నారు. అర్హులైన వారికి వెంటనే పెన్షన్ మంజూరు చేయాలని, పెన్షన్లని 2016 నుండి 4 వేలకు వికలాంగుకు 6వేలకు పెంచి వెంటనే అమలు పరచాలన్నారు. ప్రభుత్వంఏర్పడి 20 నెలలు కావస్తున్న వాగ్దానాల అమలుకు కార్యాచరణ రూపొందించకపోవడం బాధాకరమన్నారు. చేసిన వాగ్దానాలు అమలు జరపకపోతే ప్రజల విశ్వాసాన్ని కోల్పోవలసివస్తుందని వెంకట్రాములు హెచ్చరించారు.

## భారీ వర్షాన్ని లెక్కచేయని పెండెం గణేష్ ప్రజల సంక్షేమ పర్యటన



**చట్టం కోరుట్ల :** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో కురుస్తున్న భారీ వర్షాన్ని లెక్కచేయకుండా పూర్వ మున్సిపల్ కౌన్సిలర్ పెండెం గణేష్ తన బాధ్యతల్ని నిర్వర్తించారు. తాను ప్రాతినిధ్యం వహించిన వార్డులో పర్యటించి, శిథిలావస్థలో ఉన్న ఇండ్లను పరిశీలించారు. ఆ ఇళ్లలో నివసిస్తున్న ప్రజలకు అప్రమత్తంగా ఉండాలని, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచనలు చేశారు.

## దేవాలయంలో కొడకంచి బ్రదర్స్ అన్నదాన వితరణ



**చట్టం, శివ్వంపేట :** ఉమ్మడి మెదక్ జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శివ్వంపేట మండల పరిధిలోని చాకరి మెట్ల శ్రీ సహకార ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రతి సంవత్సరం శ్రావణమాసం లో ప్రతి శనివారం శివ్వంపేట మండల కేంద్రానికి చెందిన స్వర్గీయ కొడకంచి సత్య గౌడ్ జ్ఞాపకార్థం ఆయన కుమారులు కొడకంచి శ్రీనివాస్ గౌడ్, కొడకంచి రవీందర్ గౌడ్,కొడకంచి నర్సింలు గౌడ్,లు అన్నదాన వితరణ ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. అదేవిధంగా ఈ సంవత్సరం కూడా శ్రావణమాసం మొదటి శనివారం కూడా అన్నదాన వితరణ భక్తులందరికీ ఏర్పాటు చేయడం ప్రారంభించారు. ప్రసిద్ధిగాంచిన చాకరిమెట్ల శ్రీ సహకార ఆంజనేయస్వామి దేవాలయానికి పెద్ద ఎత్తున భక్తులు వస్తున్న విషయం తెలిసిందే, ఈ సందర్భంగా కొడకంచి బ్రదర్స్ మాట్లాడుతూ చాకరిమెట్ల పుణ్యక్షేత్రంలో ప్రతి శనివారం శ్రీ సహకార ఆంజనేయ స్వామి దీవెనలతో భక్తులందరికీ అన్నదాన వితరణ ఏర్పాటు చేయడం తాము అదృష్టంగా భావిస్తున్నామని వారు అన్నారు. శ్రీ సహకారాం ఆంజనేయ స్వామి దేవాలయం అభివృద్ధికి తమ వంతు సహకారం తప్పకుండా ఉంటుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కొడకంచి శివప్రసాద్ గౌడ్, బుర్ర సాయి కిరణ్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, అరుణ్ తదితరులు ఉన్నారు.

## బీడీ వర్కర్స్ ఫెడరేషన్ జాతీయ జనరల్ కౌన్సిల్ సమావేశం




**చట్టం కోరుట్ల :** బీడీ వర్కర్స్ ఫెడరేషన్ జాతీయ జనరల్ కౌన్సిల్ సమావేశం నేడు చెన్నైలో 27 జూలై ఆదివారం రోజున తమిళనాడు రాష్ట్రంలోని చెన్నై పట్టణంలో ఆల్ ఇండియా బీడీ అండ్ సిగార్ వర్కర్స్ ఫెడరేషన్ జాతీయ కౌన్సిల్ సమావేశం జరుగుతుంది ఈ సమావేశంలో 14 రాష్ట్రాల నుండి బీడీ పరిశ్రమ కు సంబంధించిన కార్మిక సంఘాలకు నాయకత్వం వహిస్తున్న ఏఐటీయూసీ అనుబంధ నేతలు పాల్గొంటున్నారు ప్రధానంగా బీడీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పైన సుదీర్ఘ చర్చలు తీర్మానాలు భవిష్యత్ పోరాటాల కార్యక్రమాలు నిర్ణయించబడుతున్నాయి బీడీ కార్మికులకు దేశవ్యాప్తంగా కనీస వేతనం ఒకే విధంగా ఉండాలని గత కొన్ని నీళ్లు గా డిమాండ్ చేస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయటం లేదు దీనిపై ప్రధాన చర్చ జరుగుతుంది అలాగే కేంద్ర ప్రభుత్వం బీడీ పరిశ్రమపై అనేక నిషేధ ఆంక్షలు చట్టాలు తీసుకొచ్చి కార్మికులకు ఉపాధి పోయే విధంగా నిర్ణయాలు తీసుకుంటుంది దీనిని వెంటనే నిలిపివేయాలని కార్మికులకు ప్రత్యామ్నాయ ఉపాధిని కల్పించేంతవరకు ఎలాంటి ఆంక్షలు చేపట్టదని కోరుతున్నారు అలాగే బీడీ పరిశ్రమ మీద ఇప్పటికే 28 శాతం జీఎస్టీ పన్ను వేసిందని ఆ జీఎస్టీని బీడీ పరిశ్రమపై తగ్గించాలని కోరనైనది మరియు కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉన్న ఈపీఎఫ్ ట్రస్ట్ బోర్డ్ సంస్థ లో ఈ బీడీ కార్మికులు ఉన్నందున కోట్లాది రూపాయలు జమ ఉన్నవి కాబట్టి 2005లో నిర్ణయించిన ప్రకారం కనీస పెన్షన్ వెయ్యి రూపాయలను 7500 కు పెంచాలని కేంద్ర ప్రభుత్వ కార్మిక శాఖ నిర్ణయించింది ట్రస్ట్ బోర్డు ఆమోదం చేయటం జరిగింది. ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారాం వెంటనే 1000 కోట్ల రూపాయలు బడ్జెట్ను కేటాయించి పెన్షన్లు పెంచాలని గత ఎన్నో ఇండ్లు ఆందోళన చేస్తున్న సమస్య పరిష్కరించడానికి ముందుకు రావటం లేదన్నారు బీడీ కార్మికుల పిల్లలకు ఉపకార వేతనం స్కాలర్షిప్ గతంలో మంజూరు చేసేవారు దీంతో పాటు అనేక సంక్షేమ పథకాలు కొనసాగుతుండేవి వాటిని వేదావీధిగా కొనసాగించాలని సంక్షేమ బోర్డును పునరుదించాలని వంద పడకల ఈఎస్ఐ దవాఖానాలను ప్రతి జిల్లాలలో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నారు బీడీ కార్మికులు పదవి విరమణ పొందిన తదుపరి వచ్చే కనీస పెన్షన్ 9000 రూపాయలకు పెంచాలని ప్రధాన డిమాండ్ చేస్తూ దేశవ్యాప్త సమ్మెళలో ఈనెల 9న కూడా పాల్గొనడం జరిగింది.

## వర్షా కాలం ముందస్తు చర్యలు తీసుకోవాలి




**చట్టం, నిర్మల్ ప్రతినిధి :** వర్షాకాలంలో భారీ వర్షాలు కురిసే అవకాశమున్న నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రత్యేక అధికారి హరికిరణ్ ఆదేశించారు. శనివారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తో కలిసి ఆయన రెవెన్యూ, మున్సిపల్, ఇరిగేషన్, ఆరోగ్య, అగ్నిమాపక, విద్యుత్, వ్యవసాయ, పశుసంవర్ధక శాఖల అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. స్పెషల్ ఆఫీసర్ మాట్లాడుతూ,జిల్లాలో లోతట్టు ప్రాంతాలను గుర్తించి, ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించే ఏర్పాట్లు చేయాలని సూచించారు. మ్యాన్‌హోల్స్, డ్రైన్లు, చెరువులు, ప్రాజెక్టుల పరిస్థితిని ఎప్పటికప్పుడు పరిశీలించాలన్నారు. వర్షాకాలంలో చెరువుల వద్ద చేపల వేటకు ప్రజలు వెళ్లకుండా అవగాహన కల్పించాలని అన్నారు. విద్యుత్ ప్రమాదాలపై ప్రజలకు హెచ్చరికలు ఇవ్వాలని, ఆడియో ద్వారా గ్రామాల్లో ప్రచారం చేయాలని తెలిపారు. సీజనల్ వ్యాధులు, అంటు వ్యాధులు ప్రబలకుండా పారిశుద్ధ్య చర్యలు తీసుకోవాలని, అవసరమైన చోట మెడికల్ క్యాంపులు నిర్వహించాలని ఆదేశించారు. ఎరువుల వినియోగంపై పర్యవేక్షణ ఉండాలని, యూరియాను వ్యవసాయానికి సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రేషన్ కార్డుల పంపిణీ ప్రజాప్రతినిధుల సమన్వయంతో షెడ్యూల్ ప్రకారం పూర్తి చేయాలని ఆదేశించారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, 24x7 కంట్రోల్ రూం ఏర్పాటు చేశామని, మీడియా ద్వారా ప్రజల్లో అవగాహన కల్పించామని తెలిపారు. ఈ సమీక్షలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఆర్డీవోలు రత్నకళ్యాణి, కోమల్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని శిశువు మృతదేహం లభ్యం

- చెత్త డబ్బాలో పారవేసిన ఘటన కలకలం
- వివరాలు వెల్లడించిన పట్టణ ఎస్ఐ వినయ్ కుమార్



**చట్టం న్యూస్ జహీరాబాద్:** జహీరాబాద్ లో గుర్తు తెలియని వ్యక్తులు మృతి చెందిన రెండు రోజుల శిశువు మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రి క్యాంటీన్ ముందున్న చెత్త డబ్బాలో పారవేసిన ఘటన కలకలం రేపింది. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణ ఎస్ఐ వినయ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం ప్రభుత్వ ఏరియా అస్పత్రి ఆవరణలోని క్యాంటీన్ వద్ద ఉన్న చెత్త బుట్టలో రెండు రోజుల క్రితం పుట్టిన మగ శిశువు గుర్తుతెలియని వ్యక్తులు తీసుకొచ్చి చెత్త డబ్బాలో వేసి వెళ్లినట్లు ఆర్ఎంఓ, ప్రభుత్వ ఏరియా హాస్పిటల్‌లోని డాక్టర్ మానస మాకు సమాచారం అందించారని తెలిపారు. విషయం తెలుసుకున్న నేను నా సిబ్బందితో ఘటన స్థలానికి చేరుకొని సిసిటీవీ కెమెరాల్లో నమోదైన దృశ్యాలను పరిశీలించగా ఇద్దరు మహిళలు శిశువును చెత్త బుట్టలో వేసి వెళ్ళిపోయినట్టుగా సీసీటీవీ కెమెరాల్లో దృశ్యాలు నమోదయ్యాయని తెలిపారు. శిశువు మృతి చెందాక పారవేశారా? లేక బ్రతికుండగానే పోషణ భారంగా భావించి వదిలించుకున్నారా? అన్న కోణంలో దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు. శిశువు శరీరంపై వివరాలతో కూడిన ట్యాగ్ కనిపించిందని, అందులో కమలమ్మ భర్త సందీప్, పుట్టిన తేదీ: 24.07.2025న ఉదయం 11:13 గంటలకు అని ఉందని తెలిపారు. ప్రస్తుతం తల్లిదండ్రులు లేదా సంరక్షకుల గుర్తింపు ఎక్కడ ఉందో తెలియదని వారు తెలిపారు. స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి వారు సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పిహెచ్ సీయస్(PHC'S) నుండి డేటాను సేకరించి ధృవీకరించే ప్రక్రియలో ఉన్నారని వారు తెలిపారు. పై విషయంలో అవసరమైన చర్యలు తీసుకోవాలని డాక్టర్ మానస ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వినయ్ కుమార్ తెలిపారు.

## రాష్ట్ర మున్నూరు కాపు సంఘం ఉపాధ్యక్షులుగా కల్లూరి హనుమంతరావు



**చట్టం, శివ్వంపేట :** తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం ఉపాధ్యక్షులుగా మెదక్ జిల్లా శివ్వంపేట మండలం ఏదుల్లాపూర్ గ్రామానికి చెందిన కల్లూరి హనుమంతరావు, నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షులు పుట్టం పురుషోత్తమరావు, చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా మున్నూరు కాపు బాంధవుల అభివృద్ధి కోసం కల్లూరి హనుమంతరావు, కృషి చేస్తున్న విషయం తెలిసిందే. మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్న కల్లూరి హనుమంతరావు, పాత్రను గుర్తించి రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియమించడం జరిగింది. ఈ సందర్భంగా మునురుకాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గా నియమితులైన కల్లూరి హనుమంతరావు మాట్లాడుతూ మున్నూరు కాపు సంఘం నియమ నిబంధనలకు, రాష్ట్ర కమిటీ ఆదేశాలను సారం మున్నూరు కాపుల సంక్షేమం, ఐక్యత, గురించి పాటుపడతా నని, సమాజంలోని బహుజన కులాలతో ఐక్యతగా ఉంటూ మున్నూరు కాపు సంఘం అభివృద్ధికి శాయశక్తుల కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రంలో మున్నూరు కాపు సంఘం ఏ కార్యక్రమం నిర్వహించిన విజయవంతానికి కట్టుబడి పని చేస్తానని కల్లూరి హనుమంతరావు, అన్నారు. తన నియమాకానికి సహకరించిన రాష్ట్ర కమిటీ సభ్యులందరికీ ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## శీర్షిక నిషాపర్వం



మద్యపాన మాయలాడిని పెనిమిటి మనువాడిన తరువాత మగువ బ్రతుకు అగమైపోయింది మతులను పోగొట్టె పానీయాన్ని అక్కున చేర్చుకొన్న తరువాత మానవత్వం మంట కలసిపోయింది. మనుజుడు మద్యపాన జిత్తులమారి వగలాడిని మనువాడి వావి వరసలు మరచిపోయి మహిళలపై అత్యాచారాలు చేస్తు మహిళల బ్రతుకు అగమం చేస్తున్నాడు కల్లు కాంపౌండ్ లో మద్యపాన వగలాడితో సరసమాడి కూలి నాలి చేసిన మొత్తం సొమ్ము దానికి తగలబెట్టి అర్ధరాత్రో అపరాత్రో ఊగుతూ తూలుతూ ఇంటికి వచ్చి మహిళల బ్రతుకు అగమం చేస్తున్నాడు మందు వదిలి ముందుకు సాగు మిత్రమా చిదిమేసిన జీవితాలను బాగు చేసుకో నేస్తమా రచన మంజుల పత్తిపాటి మాజీ డైరెక్టర్ఆ లేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ

**యాదాద్రి భువనగిరి జిల్లా తెలంగాణ రాష్ట్రం చరవాణి 9347042218**

## భరోసా సెంటర్ ద్వారా బాధిత మహిళలకు రక్షణ, భరోసా : జిల్లా ఎస్పీ అశోక్ కుమార్



**చట్టం కోరుట్ల :** లైంగిక వేధింపులు, గృహహింసకు, అత్యాచారాలకు గురైన బాధితులకు న్యాయ, వైద్య, మరియు సైకాలజికల్ సపోర్టు వంటి సేవలు ఒకే దగ్గర అందించాలన్న సంకల్పంతో భరోసా కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఎస్పి అశోక్ కుమార్ ఐపిఎస్ తెలిపారు.ఈరోజు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో భరోసా సెంటర్ యొక్క పని తీరు మరియు బాధిత మహిళలకు అందుతున్న సేవల గురించి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా లైంగిక, భౌతిక దాడులకు గురైన బాధితులకు భరోసా సెంటర్ లో కల్పించే న్యాయ సలహాలు,సైకలాజికల్ కౌన్సెలింగ్, వైద్య పరంగా తీసుకుంటున్న చర్యలు,మహిళల వేధింపులపై నమోదు అవుతున్న కేసుల వివరాలు తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు.పోక్సో, అత్యాచారా కేసులలో బాధితులను హక్కున చేర్చుకొని, వారిలో ధైర్యాన్ని నింపి, వారి సమస్యకు సత్వర పరిష్కారం చూపే దిశగా అన్నిరకాల సేవలను భరోసా సెంటర్ నందు అందించాలని అన్నారు. డ్యూటీ పరంగా ఎలాంటి సమస్యలున్న మా దృష్టికి తీసుకురావాలని, ఒక్కొక్క విభాగానికి చెందిన సిబ్బంది అందిస్తున్న సేవలను వివరంగా అడిగి తెలుసుకొని, తగు సలహాలు సూచనలు చేశారు.భరోసా సిబ్బందిని ఉద్దేశించి ఎస్పి గారు మాట్లాడుతూ బాధితులకు న్యాయం అందించడంలో ఎలాంటి అలసత్వం చూపరాదని, రాత్రి పగలు అని తేడా లేకుండా ఎళ్లవేలలా పిల్లల, మహిళల రక్షణకు అందుబాటులో ఉండాలని సూచించారు. బాధితులకు ఎలాంటి అసౌకర్యం కలగనీయకుండా అన్ని శాఖల అధికారుల కోఆర్డినేషన్ తో విధులు నిర్వహించాలని అన్నారు. భరోసా సెంటర్ సేవల గురించి జిల్లాలో విద్యార్థులకు, మహిళలకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి అవగాహన కల్పించలని భరోసా సెంటర్ సిబ్బందికి సూచించారు. జిల్లాలో భరోసా సెంటర్ ప్రారంభమైన నాటి నుండి సత్ ఫలితాలను అందించడంలో కీలక పాత్ర పోషిస్తున్న భరోసా సిబ్బందిని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అభినందించారు.

## ఎల్లారెడ్డిలో పిచ్చికుక్కల స్వైరవిహారం ఒక్కరోజే 10 మందిపై దాడి



**చట్టం, ఎల్లారెడ్డి :** ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో పిచ్చికుక్కల స్వైరవిహారం ప్రజలను తీవ్ర భయాందోళనకు గురిచేస్తోంది. శనివారం ఒక్కరోజే పిచ్చికుక్కలు 10 మందిపై దాడి చేసిన ఘటన తీవ్ర కలకలం రేపింది. ఈ కుక్క కాటుకు బాధితులైన వారు వెంటనే చికిత్స కోసం ప్రభుత్వాసుపత్రిని ఆశ్రయించగా, అక్కడ రేబీస్ వ్యాక్సిన్ అందుబాటులో లేకపోవడం మరింత ఆందోళనకు దారి తీసింది. స్థానిక వైద్యులు బాధితులను జిల్లా కేంద్రం లేదా నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లాలని సూచించడం వల్ల పేద ప్రజలు వర్షంలో కూడా ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని బయలుదేరాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇదివరకే గత నెల జూన్ 1వ తేదీన ఎల్లారెడ్డి పట్టణంలోని మున్సిపల్ కమిషనర్‌కు బీజేపీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. పట్టణంలోని ప్రతి వార్డులో వీధికుక్కలు గుంపులుగా తిరుగుతూ చిన్న పిల్లలపై దాడికి పాల్పడుతున్నాయనీ, కోతుల సంచారం కూడా బాగా పెరిగిందని పేర్కొన్నారు. దీనివల్ల ప్రజలు తీవ్ర ఆందోళనతో జీవించాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ విషయాన్ని గమనించి వెంటనే చర్యలు తీసుకోవాలని అప్పుడే విజ్ఞప్తి చేసినప్పటికీ, మున్సిపల్ అధికారులు ఏ మాత్రం స్పందించకపోవడం శోచనీయమన్నారు. ప్రజల ప్రాణాలు ప్రమాదంలో ఉన్నా పట్టించుకోని వ్యవస్థపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది ప్రజల భద్రతకు సంబంధించి అత్యంత సున్నితమైన అంశం. ప్రతి ఒక్క వార్డులో వీధికుక్కలు, కోతుల సమస్యకు శాశ్వత పరిష్కారం కనుగొనడమే కాకుండా, అత్యవసరంగా రేబిస్ వ్యాక్సిన్లు అందుబాటులో ఉండేలా చూడాలని, మున్సిపల్ అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలి అని డిమాండ్ చేశారు.

## చేగుంటలో భద్రాచల తలంబ్రాలు పంపిణి



**చట్టం ప్రతినిధి, సిద్ధిపేట (దుబ్బాక) :** సిద్ధిపేట జిల్లా గజ్వేల్ లోని శ్రీరామకోటి భక్త సమాజం ధార్మిక సేవా సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది భక్తులకు భద్రాచలం కళ్యాన తలంబ్రాల పంపిణికి శ్రీకారం చుట్టారు. అందులో భాగంగా శనివారం నాడు చేగుంట పట్టణంలోని శ్రీ మహంకాళి అమ్మవారి దేవాలయం వద్ద భక్తులకు భద్రాచల రామయ్య తలంబ్రాల పంపిణీ చేశారు రామకోటి సంస్థ ప్రతినిధులు ఈ సందర్భంగా మాట్లాడుతూ మేము భద్రాచలం వెళ్ళలేకున్నా ఆ భద్రాచల రామయ్య తలంబ్రాలు అందుకోవడం ఎన్నో జన్మల పుణ్యఫలామో అన్నారు. తలంబ్రాలు ఉచితంగా అందిస్తున్న రామకోటి రామరాజుకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు పంపిణి



**చట్టం బిచ్కుంద:** కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రంలో మార్కెట్ కమిటీ యార్డు లో రాజుల గ్రామానికి చెందిన మాలిగే సురేష్ రాజుల గారికి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు మంజూరు కావడంతో ఆ చెక్కును బిచ్కుంద మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గంగాధర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కవిత ప్రభాకర్ రెడ్డి యువజన నాయకుడు భాస్కర్ రెడ్డి చేతుల మీదుగా ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు 48000 రూపాయల చెక్కును మార్కెట్ కమిటీ డైరెక్టర్ అజయ్ పటేల్ గారికి ఇవ్వడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో బిచ్కుంద మండల అధ్యక్షునితో పాటు ,వెంకట్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అశోక్, హనుమంత్ రెడ్డి, రవి పటేల్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేసిన వినయ్ రెడ్డి



**చట్టం ఆర్మూర్:** ఆర్మూర్ మున్సిపల్ పట్టణానికి చెందిన సడాక్ బాల కిషన్, ఇటీవలే అనారోగ్యంతో వైద్య చికిత్సలు నిర్వహించుకున్న అనంతరం సీఎంఆర్ఎఫ్ ముఖ్యమంత్రి సహాయ నిధి కోసం దరఖాస్తు చేసుకోవడంతో నేడు వారి కుటుంబ సభ్యులకు చెక్కులను అందించిన ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రొద్దుటూరు వినయ్ రెడ్డి, ప్రత్యేక చొరవ తీసుకొని ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా చెక్కు పంపిణీ చేసినందుకు ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వినయ్ రెడ్డి, కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపిన బాధిత కుటుంబ సభ్యులు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఆర్మూర్ పట్టణ అధ్యక్షులు, స్థానిక మాజీ కౌన్సిలర్ ఇట్టేడి నర్సారెడ్డి, ఆర్మూర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్యం లోపించి కంపు కొడుతున్న గ్రామాలు..!

- అస్తవ్యస్తంగా మారిన పారిశుద్ధ్యం
- పట్టించుకోని సంబంధిత అధికారులు
- మంచన భారీ పడుతున్న గ్రామ ప్రజలు



చట్టం, నిర్మల్ ప్రతినిధి : నిర్మల్ జిల్లాలోని దస్తురాబాద్ కడెం ఖానాపూర్ మామడ లక్ష్మణ చందా సోన్ నిర్మల్ సారంగాపూర్ దిల్వార్పూర్ నర్సాపూర్ లోకేశ్వరం ముధోల్ కుంటాల కుబీర్ తానూర్ బాసర మండల గ్రామాలలో చోద్యం చూస్తున్న ఉన్నతాధికారులు ప్రస్తుతం కురుస్తున్న భారీ వర్షాలకు గ్రామీణ ప్రాంతాలలో పారిశుద్ధ్యం పడకేసి అస్తవ్యస్తంగా మారింది. వర్షపు నీరు ఎక్కడికక్కడే నిలిచిపోయి దుర్వాసన వెదజల్లుతోంది. గ్రామ పంచాయతీలలో అధికారులు పట్టించుకోకపోవడంతో ప్రజలు రోగాల బారిన పడి పడుతున్నారు. ప్రతిరోజు వందల మంది ప్రభుత్వ ఆసుపత్రితో పాటు ప్రైవేట్ ఆస్పత్రులలో చుట్టూ తిరుగుతున్నారు. లక్షల్లో ఏంటి పన్నులు వసూలు చేస్తున్న పంచాయతీ సిబ్బంది. కనీస సౌకర్యాలు కల్పించడంలో అధికారులు విఫలమవుతున్నారని గ్రామీణ ప్రజలు మండిపడుతున్నారు. మురికి కాలువలు నిండుకొని కంపు కొడుతున్న ఎవరూ పట్టించుకోవడంలేదని స్థానికులు వాపోతున్నారు. ఈగలు, దోమలు వృద్ధి చెంది రాత్రి సమయాల్లో కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయని మండిపడుతున్నారు. జిపి సెక్రటరీలు వచ్చామా.. వెళ్ళామా.. అన్నట్టుగా వ్యవహరిస్తున్నారని విమర్శలు ఉన్నాయి ఈ విషయం మండల స్థాయి అధికారులకు తెలిసిన పట్టించుకోకపోవడం పలు విమర్శలకు తావిస్తోంది. మండల కేంద్రమైన కుబీర్ లో ఇటీవల సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ ప్రతినిధి సాప పండరి మురికి కాల్వలను శుభ్రం చేయాలని అధికారులకు విన్నవించిన సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంతో గ్రామంలో విష జ్వరాలు విజృంభిస్తున్నాయి గ్రామానికి చెందిన ఓ మహిళకు ఇటీవల డెంగ్యూ లక్షణాలు కనిపించడంతో వైద్యాధికారులు ఆమెకు స్పెషల్ ట్రీట్మెంట్ ఇస్తున్నారు. అలాగే గతంలో డెంగ్యూ వ్యాధితో చనిపోయిన సంఘటనలు సైతం లేకపోలేవు.. మండలంలో పలువురు పంచాయతీ సెక్రెటరీలు సక్రమంగా విధులకు వెళ్లడం లేదని ఎంపీడీవో సాగర్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా వారు వెళ్తే ఏంది..? వెళ్లకపోతే ఏంది..? అని నిర్లక్ష్యపు సమాధానం ఇవ్వడం పై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి ఉన్నతాధికారుల తీరు ఇలా ఉంటే కిందిస్థాయి అధికారులు ఇలా పనిచేస్తారో ఇట్టే అర్థం చేసుకోవచ్చు కుబీర్ లో కొందర ఇటీవలు మృతి చెందారు అయితే స్మశాన వాటికలో పిచ్చి మొక్కలు పెరిగిపోయి అంత్యక్రియలు చేయడానికి కూడా వీలు లేకుండా ఉండడంతో కొందరు గ్రామస్తులు ఎంపీడీవో సాగర్ రెడ్డి దృష్టికి తీసుకు వచ్చారు. పిచ్చి మొక్కలు తొలగిస్తామని హామీ ఇచ్చి పిచ్చి మొక్కలను తొలగించారు. ఇది గ్రామస్తులు చెపితే గాని తెలియని పరిస్థితుల్లో అధికారులు ఉన్నారు. ప్రజలు చెపితే తప్ప అధికారులకు కనిపించలేదా..? గ్రామ ప్రజలు మండిపడుతున్నారు. రావడం వెళ్లడం తప్ప గ్రామ అభివృద్ధి పై దృష్టి సాధించడం లేదని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**అన్నిటికీ ఒకే సమాధానం నిధులు రావడం లేదు..!**

గ్రామాలలో మురికి కాలువలు శుభ్రం లేకున్నా, నీళ్లు రాకుండా, బలుపు వెలగడం లేదని అడిగిన అధికారులు మొదటగా చెప్పే మాట గవర్నమెంట్ నుంచి నిధులు రావడం లేదని.. మల్టీ పర్పస్ వర్కర్లకు, పంచాయతీ సెక్రటరీలకు, ఉన్నతాధికారులకు ప్రతినెల జీతాలు ఇస్తున్నది గవర్నమెంట్ కాదా..? అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ప్రతి పనికి నిధులు వస్తలేవని ముడి పెట్టడం ఏంటని కొందరు నాయకులు అధికారులను నిలదీస్తున్నారు. మురికి కాలువలు శుభ్రం చేయడానికి, చెత్త సేకరణకు, రోడ్లు శుభ్రం గా ఉంచడానికి నిధులు అవసరమా..? అని పలువురు అధికారులకు బహిరంగంగానే నిలదీస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి గ్రామాల అభివృద్ధిపై అధికారులు దృష్టి సారించేలా చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. ఇప్పటికే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల అన్ని జిల్లాల కలెక్టర్లకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తో పాటు వర్షాకాలం సందర్భంగా గ్రామాల్లో ఎటువంటి వ్యాధులు సోకకుండా ప్రత్యేక ద్వారా అవగాహన కల్పించి ప్రజలు రోగాల భారీ పడకుండా అంతేకాకుండా ప్రతిరోజు ప్రతి మండలాన్ని గ్రామాలను సందర్శించి గ్రామపంచాయతీ సిబ్బందితోపాటు అధికారులకు పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలని ప్రత్యేక సమావేశం జరిపారు దాన్ని దేఖదరు చేస్తూ ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అనే చెందగా అధికారులు వ్యవహరిస్తున్నారు అలాగే సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయమై మండల ఎంపీవో ప్రశ్నించగా బీజింగ్ పౌడర్ గ్రామ పంచాయతీలకు పంపించడం జరిగిందని, మంగళవారం, శుక్రవారం డ్రైడే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం జిల్లా యంత్రాంగం అధికారుల చొరవతో స్పందించి మండల గ్రామస్థాయిలో పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలని తమ తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్న గ్రామ ప్రజలు

## జిల్లా వ్యాప్తంగా గంజా గస్తీ కార్యక్రమం



**చట్టం, నిర్మల్ ప్రతినిధి :** జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఐపీఎస్ ఆదేశాల మేరకు, శనివారం నిర్మల్ జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలో గంజా గస్తీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అన్ని పోలీస్ స్టేషన్ల, ఇన్స్పెక్టర్లు, SHOలు తమ పరిధిలోని పాఠశాలలు, ఇంకా ఇతర నివాస స్థలాలకు దగ్గరగా ఉన్న పాన్ షాపులు, కిరాణా దుకాణాలు ఇతర వ్యాపార కేంద్రాలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో ముఖ్యంగా మత్తు పదార్థాల విక్రయంపై ప్రత్యేక దృష్టి సారించారు. ఇన్స్పెక్టర్లు, ఎస్హెచ్ఓలు సంబంధిత దుకాణదారులకు గంజా వంటి మత్తు పదార్థాలు విక్రయించడం అనేది చట్ట పరంగా నేరం అని హెచ్చరించారు. ఒకవేళ ఎవరైనా చట్టవిరుద్ధ కార్యకలాపాలు గుర్తించినచో తక్షణమే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఒకవేళ మీ పరిసర ప్రాంతాల్లో గాంజా లేదా ఇతర నిషేధిత మాదక ద్రవ్యాల నిల్వ, విక్రయం జరుగుతున్న సమాచారం ఉంటే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 100 లేదా 8712659599 నంబర్ కు కాల్ చేయండి. మీ వ్యక్తిగత వివరాలు గోప్యంగా ఉంచబడతాయని పోలీసు అధికారులు, సిబ్బంది తెలియ జేశారు. ఈ తనిఖీల్లో జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల ఇన్స్పెక్టర్లు, ఎస్ హెచ్ ఓ లు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఎల్లారెడ్డిలో యువతి అదృశ్యం



**చట్టం, ఎల్లారెడ్డి :** ఎల్లారెడ్డి మండలం బిక్నూర్ గ్రామానికి చెందిన సాయవ్వ కుటుంబంలో విషాదం నెలకొంది. తల్లి సాయవ్వ ఆదివారం జులై 20వ తేదీన సాధారణ దినంగా ప్రారంభించగా అనూహ్య సంఘటన చోటుచేసుకుంది. సాయవ్వకు ఇద్దరు కుమార్తెలు ఉండగా, పెద్ద కూతురు ఇప్పటికే వివాహం అయింది. ప్రస్తుతం ఆమె తన భర్త అబ్రహాంతో కలిసి చిన్న కూతురు సౌందర్య (20)తో బిక్నూర్లో నివాసముంటున్నారు. ఆదివారం రోజు ఉదయం సాయవ్వ చర్చికి వెళ్లేందుకు సౌందర్యను అడిగారు. అయితే నువ్వు వెళ్లి రా, నేను తర్వాత వస్తాను అంటూ సౌందర్య తల్లి సాయవ్వను పంపింది. మధ్యాహ్నం తిరిగి ఇంటికి వచ్చిన సాయవ్వకు అక్కడ కూతురు కనిపించకపోవడంతో ఆందోళనకు గురయ్యారు. వెంటనే కుటుంబ సభ్యులతో కలిసి చుట్టుపక్కల వెతికినా, సౌందర్య ఆచూకీ లభించలేదు. ఈ నేపథ్యంలో తల్లి సాయవ్వ ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్సై బొజ్జ మహేష్ తెలిపారు. యువతి అదృశ్యం గ్రామస్థులలో ఆందోళన కలిగిస్తోంది.

## గ్రీన్ డే సెలబ్రేషన్స్



**చట్టం ఆర్మూర్:** ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని శ్రీ భాషిత పాఠశాలలో శనివారం రోజు ప్రీ ప్రైమరీ విద్యార్థులకు గ్రీన్ డే సెలబ్రేషన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఆకుపచ్చ రంగు దుస్తులు ధరించి, ఆకుపచ్చ ఆకులు, పండ్లు, కూరగాయలు, మొక్కలతో వివిధ చార్టులు మోడల్స్ ప్రదర్శించారు. ఉపాధ్యాయుల మార్గదర్శకంలో పర్యావరణం యొక్క ప్రాముఖ్యత, చెట్లు నాటి వాటిని పరిరక్షించే తీరును చిన్నారులకు సరళమైన భాషలో వివరించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పోలపల్లి సుందర్, మాట్లాడుతూ పిల్లల్లో పచ్చదనంపై ప్రేమను పెంపొందించాలి. ఇలాంటి కార్యక్రమాలు వాళ్లకు ప్రకృతి విలువలను నేర్పడంలో ఎంతో దోహదపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇబ్రహీంపట్నం జూనియర్ కళాశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు



**చట్టం కోరుట్ల :** జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గం ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది. ఈ సదస్సుకు మేట్ పల్లి సీనియర్ సివిల్ జడ్జి డి నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు కంతి మోహన్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ ఆసం సంజీవ్, ఎస్సై అనిల్ కుమార్, న్యాయవాదులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు. న్యాయ పరిజ్ఞానం విద్యార్థులకు కీలకం అని సమావేశంలో ప్రసంగించిన అతిథులు చెప్పారు. ఈ సందర్భంగా విద్యార్థులకు న్యాయ వ్యవస్థ గురించి అవగాహన కలిగించేలా సదస్సు నిర్వహించారు.

## బిజెపి ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఉచిత సైకిళ్ల పంపిణీ



**చట్టం, కమలాపూర్ :** కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం వ్యాప్తంగా పదవ తరగతి ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు బండి సంజయ్ జన్మదినం నుంచి మొదలైన 'మోడీ కానుక ' పథకం లో భాగంగా ఉచిత సైకిళ్ల పంపిణీ కార్యక్రమ కమలాపూర్ మండలం గూడూరు గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న 14 మంది విద్యార్థిని విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో భాజపా మండల అధ్యక్షులు ర్యాకం శ్రీనివాస్ భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు, పాక కుమారస్వామి, నదునూరి సదానందం, కుమ్మరి శ్రీకాంత్, భయగాని సుమంత్, గాజుల అవినాష్, అంకతి రాజు, గాలిబ్ శ్రీకాంత్, కుమ్మరి భద్రయ్య, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కార్గిల్ దివాస్ మాజీ సైనికులకు సన్మానము

**చట్టం నిజామాబాద్ :** రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ అధ్యక్షులు శ్యామగర్వాల్ ఆధ్వర్యంలో కార్గిల్ దివాస్ ఘనంగా నిర్వహించడం జరిగిందని అధ్యక్షులు శ్యామ్ అగర్వాల్ తెలిపారు. 26వ జులై భారతదేశం గర్వించదగ్గ దినమని కొనియాడారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ అధ్యక్షులు అశోక్ హాజరై మాట్లాడుతూ ఇదే రోజు సరిగ్గా 25 సంవత్సరాల క్రితం కార్గిల్ యుద్ధంలో మన సైనికులు విజయడంకా మోగించి దేశానికి మరపురాని గుర్తింపును తెచ్చారని వారి సేవలు ఎంత కొనియాడినా తక్కువేనని వీర జవానుల సేవాతాత్పర్యమే నేటి భారతదేశం సస్యశ్యామలంగా ఉండటానికి కారణం అన్నారు. ఇండియన్ ఆర్మీలో విశేష సేవలు అందించిన నాయక్ ర్యాంక్ సైనికులు అయినటువంటి సాయి రెడ్డి సామ్సన్, గంగా ప్రసాద్ లకు ఘనంగా మూమెంట్లు శాలువాలతో సత్కరించడం జరిగినదని తెలిపారు. సన్మానం పొందిన సైనికులు తమ మధురస్మృతులను సందర్శకుల మధ్య పంచుకున్నారు.

## భారీ వర్షాలకు పొంగిపొర్లుతున్న వాగు



**చట్టం, తానూర్ :** నిర్మల్ జిల్లా తానూరు మండలం జారి గ్రామానికి వెళ్లాలంటే బైంసా మార్గం కానీ తానురు నుండి బోల్సా గ్రామం నుండి జేరి గ్రామం దాదాపు పది కిలోమీటర్ల మేర ఉంటుంది 30 సంవత్సరాల క్రితం వేసిన బీటి రోడ్డు ఇప్పటివరకు రోడ్డు వ్యవస్థ మధ్య మార్గంలో బాగుండడంతో భారీ వర్షాలకు వాగు మురళి పొంగడంతో గ్రామస్తుల వ్యవస్థ అగమచారంగా ఉంటుంది. దీనితో గత మూడు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలకు జరివాగు పొంగిపొర్లడంతో గ్రామస్తుల రవాణా వ్యవస్థ స్తంభించినది. ఈ నేపథ్యంలో గ్రామస్తులు మాట్లాడుతూ కొందరు మా గ్రామంలో అత్యవసర పనుల కోసం గర్భిణి స్త్రీలు రోగస్తులు వైద్య చికిత్స కోసం వెళ్లాలంటే అత్యంత దుర్భరంగా మారింది గత కొన్నిసార్లు జిల్లా కలెక్టర్ తో పాటు ప్రజాప్రతినిధులు స్థానిక ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్యే తో పాటు ప్రతి ఒక్కరికి మా గోడును విన్నవించిన పట్టించుకుని నాథుడే లేదని తమ తమ ఆవేదనతో తెలుపుతున్నారు ఇప్పటికైనా ప్రజల ప్రతినిధులు ప్రభుత్వ అధికారులు స్పందించి మా గ్రామాన్ని త్వరలో వంతెన నిర్మించాలని లేనిపక్షంలో గతంలో నివసించే పురాతన సంచార జాతులు వాసులుగా ఉండిపోతామని ఆధునిక కాలంలో అన్ని మండలాల్లో జిల్లాలోని గ్రామాలలో రోడ్ల వ్యవస్థ పునరుద్ధించగా మా గ్రామానికి ఎందుకు ఇంత చిన్నచూపు అంటూ గ్రామస్తులు వాపోతున్నారు ఎన్నికల సమయంలో మాత్రం ఓట్లు అడగటానికి బండ్ల పైన బండ్లు ప్రచారాల నిమిత్తం వచ్చి గ్రామంలో సందడి నెలకొంటారు కానీ మా సమస్యల పట్ల ఎవరు పట్టించుకోరు అని అన్నారు. గ్రామంలో గల బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని కోరుతూ అలాగే బీటీ రోడ్డు కూడా సంక్షించేయాలని కోరుతూ నిర్మల్ జిల్లా తానూర్ మండలం ఝరి బి గ్రామం వాసులం వర్షాకాలంలో అత్యవసర పరిస్థితుల్లో మా బ్రిడ్జి దాటడానికి చాలా ఇబ్బందికరంగా మారుతుంది కావున జిల్లా కలెక్టర్ మేడంగారు దయతలచి ఒక్క బ్రిడ్జి నిర్మాణం సంక్షేమయ్యేటట్లు చూడాలని మీ ద్వారా ప్రభుత్వానికి కోరుతున్నాము అంటూ గతంలో పోయిన సంవత్సరం అధికారులు వచ్చారు పోయారు కానీ ఎస్టిమేట్ చేశారు ఇప్పటికీ పనులు లేకపోవడంతో ఇష్టమేంట్ ఎలా వేశారు మాకు తెలియదు కానీ దయచేసి, బీటీ రోడ్డు బ్రిడ్జి నిర్మాణం చేపట్టే విధంగా చూడాలని కోరుతూ, అలాగే మా గ్రామంలో ప్రభుత్వ జిల్లా పరిషత్ హైస్కూల్ ఉంది కానీ అందులో కొన్ని ఉపాధ్యాయులు లేక విద్యార్థులకు చాలా ఇబ్బంది పడుతున్నారు మేడం కలెక్టర్ మా బాధను అర్థం చేసుకొని మా యొక్క బాధను తీరుస్తారని కోరుతూ ఝరి బి గ్రామస్తుల తమ తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు.

## అర్హులందరికీ నూతన రేషన్ కార్డులు



**చట్టం, నిర్మల్ ప్రతినిధి :** ప్రభుత్వం పేద ప్రజలకు నూతనంగా అందిస్తున్న రేషన్ కార్డులతో అర్హులందరికీ ఉచిత సన్న బియ్యం అందుతాయని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. శనివారం కడెం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఖానాపూర్ శాసన సభ్యులు వెడ్మా బొజ్జు పటేల్, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాల ప్రత్యేక అధికారి హరికిరణ్ తో కలిసి కలెక్టర్ అర్హులైన లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ పథకాలు అన్నింటికి రేషన్ కార్డులే ప్రామాణికం అని, గత కొద్ది రోజులుగా నూతన రేషన్ కార్డులు అందకపోవడంతో ప్రజలు అవస్థలు పడ్డారని అన్నారు. ప్రభుత్వం పంపిణీ చేసిన రేషన్ కార్డుల ద్వారా ప్రజలందరికీ ఆరు కిలోల చొప్పున రేషన్ దుకాణాల ద్వారా ఉచిత సన్న బియ్యం అందుతాయని చెప్పారు. కడెం మండలంలో 966 నూతన రేషన్ కార్డులు మంజూరయ్యాయని అన్నారు. 2 వేలకు పైగా రేషన్ కార్డులలో పేర్లు చేర్చడం జరిగిందని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ మాట్లాడుతూ, గత కొన్నేళ్లుగా ప్రజలకు నూతన రేషన్ కార్డులు లేక ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొన్నారని చెప్పారు. ఖానాపూర్ నియోజకవర్గంలో దాదాపు 20 వేల కుటుంబాలకు లబ్దిచేకూరిందని తెలిపారు. ప్రజలకు నూతన రేషన్ కార్డులు అందించడం ద్వారా ప్రభుత్వం అందించు అన్ని పథకాల ఫలాలు పొందుతారని అన్నారు. నూతనంగా రేషన్ కార్డులు పంపిణీ చేయడంతో మరింత మంది ప్రజలు ఇందిరమ్మ ఇండ్లు, రైతు రుణమాఫీ, ఉచిత విద్యుత్, వంటగ్యాస్ సబ్సిడీ, వంటి ఎన్నో పథకాలను అదనంగా పొందుతారని అన్నారు. పేద ప్రజలందరూ పస్తులు ఉండకుండా నాణ్యమైన ఆహారాన్ని మూడు పూటలా కడుపునిండా తినాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిందని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలోని తెలంగాణ సాంస్కృతిక సారధి కళాజాత బృందాలు ప్రభుత్వ పథకాలు, సీజనల్ వ్యాధుల నియంత్రణ, తదితర అంశాలపై అవగాహన కలిగేలా సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మెన్ పడిగెల భూమన్న భూషణ్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, జిల్లా పౌరసరఫరాల అధికారి రాజేందర్, తహసిల్దార్ ప్రభాకర్, ఎంపీడీవో అరుణ, రేషన్ కార్డుల లబ్ధిదారులు, రేషన్ డీలర్లు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మెగా జాబ్ మేళాకు విశేష స్పందన

**చట్టం నేరడిగొండ :** స్వాతంత్ర్య భారత దేశంలో వెనుబడిన ప్రాంతం బోథ్ నియోజకవర్గ నిరుద్యోగ యువతి యువకుల బాధను చూసి వారికి ఒక ఉపాధి కల్పించాలన్న ఉద్యేశ్యంతో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ శనివారం ఇచ్చొడ మండల కేంద్రంలో నిర్వహించిన మెగా జాబ్ మేళాకు విశేష స్పందన వచ్చింది. వేల సంఖ్యలో నిరుద్యోగులు వచ్చి ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇంటర్వ్యూలో ప్రతిభ కనబరిచిన నిరుద్యోగులకు సంబంధిత కంపనీల ఆఫర్ లేటర్లను బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాధవ్ మాట్లాడుతూ జాబ్ మేళాకు మొత్తం రిజిస్ట్రేషన్ లు 6448 మంది చేసుకొని ఇంతటి వర్షంలో సైతం 4532 మంది హాజరు కావడం సంతోషంగా ఉందన్నారు. జరిగిన జాబ్ మేళాలో తక్షణమే మొదటి రౌండ్లోనే సెలెక్ట్ అయిన 312 మంది నిరుద్యోగులకు గౌరవ బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ గారు నియామక పత్రలను అందజేశారు. రానున్న రోజుల్లో నియోజకవర్గ యువత అందరికి ఉపాధి కల్పించే దిశగా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బోథ్ నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## కోర్టు పనితీరుపై సమీక్ష న్యాయమూర్తి శ్రీవాణి, జిల్లా ఎస్పీ



**చట్టం, నిర్మల్ ప్రతినిధి :** నిర్మల్ జిల్లా న్యాయ మండలిలో జిల్లా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ కోర్టు న్యాయమూర్తి శ్రీవాణి అధ్యక్షతన, జిల్లా పోలీసు అధికారిని డా.జి.జానకి షర్మిల సమక్షంలో కేసుల పురోగతిపై సమీక్షా సమావేశం నిర్వహించబడింది. ఈ సందర్భంగా న్యాయమూర్తి పోలీసు అధికారులకు, కోర్టు డ్యూటీ కానిస్టేబుళ్లకు పలు సూచనలు చేస్తూ, పెండింగ్లో ఉన్న కేసులు, వారెంట్ల అమలు, చార్జ్‌షీట్లు దాఖలు వంటి అంశాలపై విపులంగా చర్చ జరిగింది. కేసుల విచారణలను వేగవంతం చేయాలని, సకాలంలో చార్జ్‌షీట్లు దాఖలు చేయాలని, న్యాయ ప్రక్రియలు ఆలస్యంకాకుండా చూడాలని, సుదీర్ఘ కాలంగా పెండింగ్ లో ఉన్న కేసులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమీక్షలో జిల్లా న్యాయమూర్తి శ్రీవాణి, జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిలతో పాటు జిల్లా సబ్ జడ్జి శ్రీనివాస్, డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ రాధిక, ఆర్ డి ఓ రత్న కల్యాణి, భైంసా ఏ ఎస్పీ అవినాష్ కుమార్, నిర్మల్ ఏఎస్పీ రాజేష్ మీన ఐపిఎస్, ఇన్స్పెక్టర్లు, ఎస్ఐ లు, కోర్టు డ్యూటీ కానిస్టేబుల్స్, ఇతర కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన లబ్ధిదారులకు రేషన్ కార్డులు పంపిణీ చేసిన బోధన్ ఎమ్మెల్యే



**చట్టం రెంజల్ :** రెంజల్ మండలం సాటాపూర్ గ్రామంలో శనివారం సామియా కళ్యాణ మండపం ఆవరణలో అరులైన లబ్ధిదారులకు 505 రేషన్ కార్డులు మాజీ మంత్రి బోధన్ ఎమ్మెల్యే ప్రొద్దుటూరు సుదర్శన్ రెడ్డి పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలలో భాగంగా నేటి రోజున 505 రేషన్ కార్డులను అర్హులైన లబ్ధిదారులకు అందజేశామని తెలిపారు. రేషన్ కార్డులు నిరంతర ప్రక్రియ దరఖాస్తు చేసుకున్న ప్రతి అర్హులైన లబ్ధిదారులకు పంపిణీ చేయడానికి అధికారులు కృషి చేస్తున్నారని గుర్తు చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలో 10 సంవత్సరాలు అధికారంలో ఉండి కూడా ఒక్క రేషన్ కార్డులను పంపిణీ చేపట్ట లేకపోయారని ఎద్దేవా చేశారు . రానున్న రోజులలో రాష్ట్ర ప్రభుత్వం మరిన్ని సంక్షేమ పథకాలను ప్రజల కోసం అందుబాటులోకి తేవడం జరుగుతుందని తెలిపారు. వ్యవసాయదారులు పామ్ ఆయిల్ పంట వేసి రైతులు సహకరిస్తే పామాయిల్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ అంకిత్ సబర్వాల్, రాష్ట్ర ఉర్దూ అకాడమీ అధ్యక్షులు తాహెర్ బీన్ హందాన్, జిల్లా గ్రంథాలయ సంస్థల అధ్యక్షులు అంతిరెడ్డి రాజారెడ్డి, మండల ప్రత్యేక అధికారి డి ఎల్ పి ఓ నాగరాజు, మాజీ ఎంపీపీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోబిన్ ఖాన్, బోధన్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కార్తిక్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సురేందర్ గౌడ్, సాయిబాబా గౌడ్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గైని కిరణ్, మండల మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఇందిరా రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కుర్మ శ్రీను, మాజీ సర్పంచ్ జావీద్, ఎంపీడీవో వారణాసి కమలాకర్, తహసిల్దార్ మమత, రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాజు, ఆసాని అనిల్, బోగిడి రవి, అబ్బోల శ్రీకాంత్, రెంజల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు గైన సాయిలు, గైని శివ కుమార్, తాడ్ బిలోలి నరసయ్య, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం విస్తీర్ణ అధికారి కరిపి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ ఫోటోగ్రాఫర్ గుర్రం రాములు మృతి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**చట్టం శంకరపట్నం :** శంకరపట్నం మండలం కేశవపట్నం గ్రామానికి చెందిన సీనియర్ ఫోటోగ్రాఫర్ గుర్రం రాములు శుక్రవారం కన్నుమూశారు. ఈ విషయం తెలుసుకున్న కరీంనగర్ జిల్లా ఫోటో అండ్ వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు తుమ్మ చందు శనివారం రాములు కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి, 10, వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి బొంగుని మధుసూదన్ గౌడ్, శంకరపట్నం మండల అసోసియేషన్ అధ్యక్షుడు చౌడమల్ల సంపత్, ప్రధాన కార్యదర్శి బొంగుని కుమార్, ఉపాధ్యక్షులు మనోజ్ చారి, గోరేమియా, కోశాధికారి రమేష్, సలహాదారుడు స్వామి, ప్రచార కార్యదర్శి అజీమ్, కార్యవర్గ సభ్యులు కుమార్, శ్రీనివాస్, రాజయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శంకరపట్నం మండల అసోసియేషన్ తరపున కరీంనగర్ జిల్లా అసోసియేషన్ పెద్దలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

## పుట్టగొడుగుల్లా పుట్టుకొని వస్తున్న ప్రవేట్ హాస్టల్




**చట్టం, నిర్మల్ ప్రతినిధి :** నిర్మల్ జిల్లా పట్టణంతో పాటు ఆయా మండలాల్లో ప్రైవేట్ పాఠశాలలు తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని శనివారం ఎస్ఎఫ్ఐ నిర్మల్ కన్వీనర్ దిగంబర్ అన్నారు. మాట్లాడుతూ నిర్మల్ పట్టణ వ్యాప్తంగా నిర్వహిస్తున్న హాస్టల్లో పై పోలీసులు తనిఖీలు నిర్వహించాలి. అని డిమాండ్ చేశారు హాస్టల్ మేనేజ్మెంట్లతో సమావేశం నిర్వహించాలి. అని తెలిపారు లేడీస్ హాస్టల్ వద్ద రక్షణ కల్పించాలి. ప్రతి హాస్టల్లో సిసి కెమెరా ఏర్పాటు చేసి నిత్యం పరివేక్షించాలి. అర్ధరాత్రి పూట యువకులు బయటకు రాకుండా జాగ్రత్త తీసుకునేలాగా హాస్టల్ యజమానాలు ఆదేశించాలి. హాస్టల్ ఏర్పడేటకు గుర్తింపును పదేవిధంగా చర్యలు తీసుకోవాలి. అదేవిధంగా ప్రైవేట్ హాస్టల్లో విధి విధానాలు రూపు పొందించడంలో అనేక వైఫల్యాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఈ మధ్యకాలంలో ప్రవేట్ హాస్టల్లో అనేవి ఇంట్లోనే ఏర్పాటు చేస్తున్నారు. విద్యార్థిని విద్యార్థులకు నెలకు ఒకరి నుంచి రూ .4000 వదులుకొని 10000 వరకు ఏసి నానేసి అని రూమ్స్ అని చెప్పి వాడి దగ్గర నుంచి డబ్బులు దోచుకుంటున్నారు.. ప్రైవేట్ హాస్టల్లో భోజనం సరిగా ఉండకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రవేట్ హాస్టల్ యాజమాన్యం పైన కఠినమైన చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ గా డిమాండ్ చేస్తున్నాం అని అన్నారు.

## వ్యవసాయ మార్కెట్ కమిటీ సూపర్వైజర్ అన్నపూర్ణ ఉద్యోగ విరమణ సన్మాన సభ




**చట్టం సిద్దిపేట ప్రతినిధి :** సిద్దిపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ సూపర్వైజర్ వడ్ల అన్నపూర్ణ ఉద్యోగ విరమణ సన్మాన సభ సిద్దిపేట లో ఇంటిగ్రేడ్ మార్కెట్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్థిదారుల అసోసియేషన్ అధ్యక్షులు పోతురాజు ముకుందం మాట్లాడుతూ గత 35 సంవత్సరాల నుంచి పలు పలు ప్రాంతాలలో దుబ్బాక, గజ్వేల్, చిన్నకోడూరు మండల కేంద్రం లో జిల్లా కేంద్రలో ప్రభుత్వం సంబంధిత వ్యవసాయ మార్కెట్ కమిటీలలో వివిధ స్థాయిలలో పనిచేసి నిరంతర సేవలు అందించి రైతుల మన్ననలను పొందిన సహనశీలిగా గుర్తింపు పొంది నా అన్నపూర్ణకి విరమణ సన్మాన సభ కార్యక్రమం ఆర్తి దారుల అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో అధ్యక్షులు పోతరాజు ముకుందం, గౌరవ అధ్యక్షులు రామకృష్ణ, సెక్రెటరీ రహీం, ఉపాధ్యక్షుడు జంగం చందు, కోశాధికారి గంజి శ్రవణ్, దండాబోయిన మల్లేశం, పత్తి బస్వరాజు హమాలీ సోదరులు, రిటైల్ వర్తకులు పాల్గొన్నారు.

## విద్యుత్ శాఖ నిర్లక్ష్యానికి మరో గేదె మృతి



**చట్టం ఎల్లారెడ్డి :** ఎల్లారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని ఐదవ వార్డు గండిమాసనిపేట్ గేట్ వద్ద శనివారం మరోసారి విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం ఓ నిర్దోష గేదె ప్రాణం తీసింది. స్థానిక రైతు తరికొప్పుల సంగమేశ్వర్‌కు చెందిన పాల గేదె అకస్మాత్తుగా ట్రాన్స్‌ఫార్మర్‌కు తాకి విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందింది. ఈ సంఘటన గ్రామంలో తీవ్ర ఆవేదన కలిగించింది. గ్రామస్థుల వేదనను ప్రతిబింబిస్తూ వారు తెలియజేసిన వివరాల ప్రకారం, ప్రమాదం జరిగిన ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ రక్షణ కంచె లేకపోవడం వల్లే ఈ విషాదకర ఘటన జరిగిందని ఆరోపించారు. ఇదే ప్రాంతంలో గతంలోనూ ఇలాగే రెండు గొర్రెలు, ఒక దూడ మరియు రెండు నెలల క్రితం ఓ గొర్రెపోతు మృత్యువాత పడ్డారని గుర్తు చేశారు. గేదె యజమాని సంగమేశ్వర్ కన్నీటి కణాలతో మాట్లాడుతూ, ఈ గేదె రోజుకు ఎనిమిది లీటర్ల పాలు ఇచ్చేదనీ, ఉదయం నాలుగు లీటర్లు, సాయంత్రం నాలుగు లీటర్లు. దీని విలువ కనీసం రూ.1,00,000/ లక్ష రూపాయలు ఉంటుంది. మాకు ఇది కుటుంబ సభ్యుల్లా ఉండేది. ఇప్పుడు ఒక్కసారిగా అన్నీ కోల్పోయిన బాధలో ఉన్నాను, అన్నారు. ఈ నేపథ్యంలో గ్రామస్థులు సంబంధిత విద్యుత్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ వెంటనే స్పందించి బాధిత రైతుకు న్యాయం చేయాలని, ప్రమాదాల నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ట్రాన్స్‌ఫార్మర్ల చుట్టూ రక్షణ కంచె ఏర్పాటు చేయాలి. లేకపోతే మానవ జీవితాలు కూడా ముప్పులో పడతాయి, అంటూ వారు ఆందోళన వ్యక్తం చేశారు.

## ప్రతి వ్యక్తి మూడు మొక్కలు నాటాలి



**చట్టం ఆర్మూర్:** ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని జంబి హనుమాన్ ఆలయ ప్రాంగణంలో శనివారం రోజు నిర్వహించు అన్నదాన కార్యక్రమానికి ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ప్రొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి, విచ్చేసి అన్నదాన కార్యక్రమంలో పాల్గొని అన్న ప్రసాదం తీసుకున్నారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో పలు చెట్ల మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వ్యక్తి మూడు మొక్కలు నాటాలన్నారు. వన మహోత్సవంలో భాగంగా ఆయన అన్నారు. తన నిధులలో నుండి ఆలయంలో మండప నిర్మాణం కొరకై 15 లక్షల రూపాయలు మంజూరు చేశారు. రానున్న రోజుల్లో మందిరాన్ని సర్వాంగ సుందరంగా తీర్చి దిద్దుకుందాం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయం ఈవో శ్రీరాం రవీందర్, చైర్మన్ రేగుల సత్యనారాయణ, ఏఎంసీ చైర్మన్ సాయిబాబాగౌడ్, పండిత్ పవన్, డైరెక్టర్లు దొండి రమణ, పింజా అభినవ్, జంగిడి భోజన్న, చిట్యాల నవీన్, నారాయణరెడ్డి, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు మొదటి విడత డబ్బులు మంజూరు



**చట్టం ఆర్మూర్:** ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని పెర్కిట్ 5వ వార్డులో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో చేపట్టిన ఇందిరమ్మ ఇల్లు పథకంలో భాగంగా మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్లకి ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ప్రొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి, చొరవతో మొదటి విడత డబ్బులు ఇందిరమ్మ లబ్ధిదారు హరీష్, యొక్క అకౌంట్లో డబ్బులు తెలంగాణ ప్రభుత్వం 1,00,000 లక్ష రూపాయలు జమ చేయడమైనదనీ, ఈ సందర్భంగా వారు ప్రియతమ నాయకుడు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, డైనమిక్ ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాజు, ఆర్మూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, ఏఎంసీ చైర్మన్ సాయిబాబా గౌడ్, ఆర్మూర్ పట్టణం మాజీ మున్సిపల్ చైర్మన్ పవన్ పండిట్ , ఆర్మూర్ పట్టణ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ మున్ను, 5వ వార్డు ఇంచార్జ్ మాజీ కౌన్సిలర్ శాల ప్రసాద్, తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థి నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలి



**చట్టం, షాద్ నగర్ ప్రతినిధి:** శ్రీ కాకతీయ హైస్కూల్ లో ముగిసిన SPL, CPL ఎన్నికలు రంగారెడ్డి జిల్లా, షాద్ నగర్ పట్టణంలోని శ్రీ కాకతీయ హైస్కూల్ లోని స్కూల్ ప్రిన్సిపాల్ స్వాతి రెడ్డి ఆధ్వర్యంలో వారం రోజులుగా జరిగిన ఎస్పీఎల్ (SPL), సిపిఎల్ (CPL) ఎన్నికలు ఉత్సాహంగా పూర్తయ్యాయి. సాధారణ ఎన్నికల తరహాలో నామినేషన్ ప్రక్రియ, ఎన్నికల ప్రచారం, ఓటు హక్కు వినియోగం జరగగా, విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ ఎన్నికల్లో స్కూల్ పీపుల్ లీడర్ 1 (SPL1)గా ఎస్. భవాని, స్కూల్ పీపుల్ లీడర్ 2 (SPL2)గా సాయి పునీత్ విజయం సాధించారు. సిపిఎల్ 1గా సినోహ, లోహిత్, విశాల్, విగ్నేష్, కార్తీక్, సాయి చరణ్, పి. చరణ్, సిపిఎల్ 2గా నిహారిక, మరియం, గౌరవ్, అన్షుద్ వైష్ణవ్, తపశ్రీ, శ్రీలక్ష్మి ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కేశంపేట మాజీ జడ్పీటీసీ తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి మాట్లాడుతూ...ప్రతి విద్యార్థి చిన్ననాటి నుండి నాయకత్వ లక్షణాలను అభివృద్ధి చేసుకోవాలి. సమాజం పట్ల బాధ్యతా భావం పెంపొందించేందుకు ఇటువంటి ఎన్నికలు ఎంతో దోహదపడతాయని అన్నారు.స్కూల్ ప్రిన్సిపాల్ స్వాతి రెడ్డి, ఉపాధ్యాయ బృందం విజేతలను అభినందించారు.యథార్థ ప్రజాస్వామ్య ప్రాతినిధ్యంతో నిర్వహించిన విద్యార్థి ఎన్నికలు అందరికీ ప్రేరణగా నిలిచాయి.

## 109వ వారానికి చేరిన హనుమాన్ చాలీసా పారాయణం



**చట్టం ఆర్మూర్:** ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని జర్నలిస్ట్ కాలనీలోని శ్రీ భక్త హనుమాన్ ఆలయ కమిటి ఆధ్వర్యంలో ప్రతీ శనివారం నిర్వహించే హనుమాన్ చాలీసా పారాయణం నేటికి 109వ వారానికి చేరుకుంది. ఈ సందర్భంగా ఆలయ కమిటి అధ్యక్షులు పుప్పాల శివరాజ్ కుమార్, మాట్లాడుతూ జర్నలిస్ట్ కాలనీలోని హిందు సభ్యుల ప్రోద్బలంతోనే ఇంతటి భక్తి భావనతో ఇన్ని వారాలుగా నిర్విఘ్నంగా నిర్వహించామన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ కార్యవర్గానికి, భక్తులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ రోజు ప్రసాద దాతలు ముక్క సూరజ్ గుప్త, దంపతులు గంగాదేవి రైస్ మిల్, బొళ్ళ జీవన్ దంపతులు, నల్ల సాయన్న దంపతులు, ఈ కార్యక్రమంలో కొక్కెర భూమన్న, బోల్లు జీవన్, ఎర్ర భూమయ్య, నరహరి, గోపి రెడ్డి, గణపతికాలమండలి సురేష్ పంతులు, పోషెట్టి, నారాయణ, అందాపూర్ సాయన్న, హరికృష్ణ, సాయినాథ్, నల్ల సాయన్న, బాజన్న, నూత్ పల్లి, లోకేష్, శశాంక్, రేవంత్, వివేక్, బేబీ రాజశ్రీ, తదితరులు పాల్గొన్నారు.

## పి ఎసి ఎస్ ఎరువుల గోదాం ప్రారంభించిన వ్యవసాయ అధికారి వేణు యాదవ్



**చట్టం గంగారం:** ఈరోజు గంగారం మండలం మర్రిగూడెం గ్రామంలో పిఎసిఎస్ ఎరువుల గోదాం మండల వ్యవసాయ అధికారి టి.వేణు యాదవ్ ప్రారంభం చేయడం జరిగింది. ఇకనుండ ఎరువుల కొరత లేకుండా పిఏసీఎస్ ద్వారా కూడా రైతులకు అనువైన ధరలలో యూరియా మరియు ఇతర ఎరువులు అందుబాటులో ఉంచడం జరుగుతుంది, ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ సీఈఓ వెంకన్న గారు వ్యవసాయ విస్తరణ అధికారులు కిషోర్ కుమార్ , సంతోష్ మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు

## ఇంటింటికి నల్ల నీరు



**చట్టం రామాయంపేట :** మెదక్ జిల్లా రామాయంపేట పట్టణం ఐదవ వార్డులో మిషన్ భగీరథ మీరు ప్రతి ఇంటికి అందిస్తామని పైప్ లైన్ వేసేటప్పుడు టీపీసీసీ కార్యదర్శి ఈ సందర్భంగా మాట్లాడాడు. వార్డులో ప్రతి ఇంటికి నల్లా కనెక్షన్ తప్పనిసరి అని ఆయన అన్నారు. రోజువారి అవసరాలకు నీళ్లు కచ్చితంగా కావాలని వాటిని సరైన రీతిలో సరైన పద్ధతిగా అందిస్తామని అది ప్రభుత్వ ఆకాంక్షని ఆయన అన్నారు. ఇంకేమైనా ఇబ్బందులు ఉన్నట్టయితే నా దృష్టికి తీసుకురావాలని ఆయన వార్డు ప్రజలతో అన్నారు. ప్రజా సమస్యలే మా ఆయుధాలు అని వాటిని తీర్చే వరకు నిద్రపోమని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఎమ్మెల్యే రోహిత్ రావు సహాయం సహకారాలు ఎల్లప్పుడూ మనకు ఉంటాయని ఆయన కూడా ఆకాంక్షిస్తారని ఈ సందర్భంగా తెలిపారు. ఆయన ఎప్పుడూ ప్రజల మనిషి గాని ఆయన సొంత విషయం పక్కనే పెట్టి ప్రజా సంబంధాలు కొనసాగించాలని ఆకాంక్షిస్తూ ఐదో వార్డులో నీటి సమస్యను తీర్చాలని ఇంకేమైనా సమస్యలుంటే నా ద్వారా ఎమ్మెల్యే కు తెలుపుకోవాలని టి పి సి సి కార్యదర్శి సుప్రభాత రావు తెలిపారు.w

# తెలంగాణ రాజకీయాల్లో పద్మశాలి కులస్తులు ఎక్కడ?

- **జనాభా బలం ఉన్న - ఆశించిన ప్రాబల్యం ఎందుకు లేదు?**



**చట్టం నిజామాబాద్:** తెలంగాణ రాష్ట్రంలో, ముఖ్యంగా నిజామాబాద్, సిరిసిల్ల, కరీంనగర్ జగిత్యాల వంటి కీలక జిల్లాల్లో, పద్మశాలి కులస్తులు జనాభా పరంగా గణనీయమైన సంఖ్యలో ఉన్నారు. కాపుల తర్వాత రాష్ట్రంలో రెండవ అతి పెద్ద సమూహంగా ఉన్నప్పటికీ, రాజకీయ ప్రాతినిధ్యం విషయానికి వస్తే స్థానిక స్థాయిలకే పరిమితం కావడం తీవ్రమైన ఆత్మవిమర్శకు దారితీస్తోంది. ఎంపీ, ఎమ్మెల్యే వంటి ఉన్నత స్థాయి పదవుల్లో పద్మశాలీల ప్రాబల్యం ఎందుకు నామమాత్రంగా ఉంటోంది? కేవలం కార్పొరేటర్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ టికెట్లకే ఎందుకు పరిమితమవుతున్నారు? డబ్బు ఖర్చు పెట్టగలిగే స్థితిలో ఉన్నా, ఎక్కడ లోపం జరుగుతోంది? ఈ ప్రశ్నలు ప్రతి పద్మశాలి హృదయాన్ని తొలిచేస్తున్నాయి.

**చేదు నిజాలు: మనమెక్కడ తప్పు చేస్తున్నాం?**
ప్రస్తుతం నిజామాబాద్‌తో సహా రాష్ట్రంలోని అన్ని ప్రధాన పార్టీలలో (కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్) పద్మశాలి నాయకులు ఉన్నారు. కానీ వారి రాజకీయ ఆకాంక్షలు ఎందుకు కార్పొరేటర్ స్థాయిని దాటడం లేదు?

**గుండెల్లో కుంపటిలా ఐక్యత లేమి:** ఇది పద్మశాలి సమాజంలోని అత్యంత పెద్ద సమస్య. కుల సంఘాల , తర్పల మధ్య విభేదాలు, వ్యక్తిగత ప్రయోజనాలు, ఒకరిని చూసి ఒకరు ఓర్వలేకపోవడం – ఇవన్నీ మన ఐక్యతను పటాపంచలు చేస్తున్నాయి. ఈ చీలిక మన రాజకీయ బేరసారాల శక్తిని పూర్తిగా తుడిచిపెడుతోంది. "మనవాళ్లే మనకు మద్దతు ఇవ్వరు" అనే భావన రాజకీయ పార్టీల్లో గూడుకట్టుకునేలా చేస్తోంది.

**డబ్బు ఉంది, కానీ రాజకీయం తెలియదా?:** మన పద్మశాలి సోదరుల్లో వ్యాపారవేత్తలు, ఆర్థికంగా స్థిరపడిన వారు ఎంతోమంది ఉన్నారు. కానీ ఆ ఆర్థిక బలాన్ని రాజకీయ శక్తిగా మార్చడంలో మనం విఫలమవుతున్నాం. ఎమ్మెల్యే, ఎంపీ ఎన్నికల్లో అవసరమయ్యే భారీ వ్యయానికి సంఘీభావంగా నిలబడలేకపోతున్నాం. పార్టీలలో కీలక పదవులను దక్కించుకోవడానికి కావాల్సిన లాబీయింగ్, వ్యూహం మనకు లోపిస్తున్నాయి. డబ్బు ఖర్చు పెట్టగలిగినా, అది కేవలం వ్యక్తిగత స్థాయిలోనో, లేదా స్థానిక ఎన్నికలకే పరిమితం కావడం ఎవరి తప్పు?

**పార్టీల దృష్టిలో మనం బలహీనంగా ఉన్నామా?:** రాజకీయ పార్టీలు మన ఓటు బ్యాంకును గుర్తించినా, కీలక పదవులు కేటాయించడంలో మాత్రం మనకు ప్రాధాన్యత ఇవ్వడం లేదు. "వీళ్లు ఐక్యంగా లేరు, ఎంతమంది ఉన్నా ఓట్లు చీలిపోతాయి" అనే నిర్లక్ష్యం పార్టీల్లో ప్రబలంగా కనిపిస్తోంది. మన నాయకులు తమ సామాజిక బలాన్ని నిరూపించుకోలేకపోవడం, లేదా పార్టీ అధిష్టానంపై తగిన ఒత్తిడి తీసుకురాలేకపోవడం ఒక బలహీనతగా మారింది.

**స్థానిక వాదానికే పరిమితం కావడం:** మన నాయకుల్లో చాలామంది తమ రాజకీయ కార్యకలాపాలను తమ సంఘాలకు, సొంత గ్రామం, మండలానికే పరిమితం చేసుకుంటున్నారు. నియోజకవర్గా స్థాయిలో, రాష్ట్రస్థాయిలో లేదా జాతీయ స్థాయిలో తమ ప్రభావాన్ని విస్తరించుకోలేకపోవడం, విశాల దృక్పథం కొరవడటం రాజకీయ ఎదుగుదలకు పెద్ద అడ్డంకి.

**యువతకు దారి చూపడం లేదా?:** యువ పద్మశాలీలు రాజకీయ రంగంలోకి రావడానికి పెద్దగా ఆసక్తి చూపకపోవడం, లేదా వారికి సరైన మార్గదర్శకత్వం, మద్దతు లభించకపోవడం కూడా ఒక కారణం. అనుభవం, ఆర్థిక బలం ఉన్న కొందరు నాయకులకే రాజకీయాలు పరిమితమైతే, కొత్త తరం నాయకత్వం ఎదగకుండా ఆటంకాలు ఏర్పడతాయి.

**ముందుకు వెళ్లేదెలా? తక్షణ కార్యాచరణ అవసరం!**
పద్మశాలి కులస్తులు తమ జనాభా బలానికి తగిన రాజకీయ ప్రాబల్యాన్ని సాధించాలంటే, పటిష్టమైన ప్రణాళిక, చిత్తశుద్ధి, తక్షణ కార్యాచరణ అవసరం.

**1.పద్మశాలి ఏక్తా" – నినాదం కాదు, నిజం కావాలి!**

**కుల సంఘాల అతీత ఐక్యత:** మన కుల సంఘాల మధ్య ఉన్న చిన్న చిన్న భేదాలను పక్కన పెట్టాలి. అందరూ ఒకటే అనే భావనతో ముందుకు రావాలి. 'పద్మశాలి ఏక్తా' అనేది కేవలం నినాదం కాకుండా, ఆచరణలో నిజం కావాలి.

**పటిష్ట రాష్ట్రస్థాయి ఏకైక వేదిక:** ఒక బలమైన, పారదర్శకమైన రాష్ట్రస్థాయి ఏకైక పద్మశాలి ఐక్యవేదికను ఏర్పాటు చేయాలి. ఇది అన్ని జిల్లాల సంఘాలను, నాయకులను ఏకతాటిపైకి తీసుకువచ్చి, రాజకీయ పార్టీలతో సమష్టిగా బేరసారాలు చేయడానికి శక్తినిస్తుంది.

**2. డబ్బును రాజకీయ శక్తిగా మారుద్దాం!**

**పద్మశాలి పొలిటికల్ ఫండ్:** ఆర్థికంగా బలంగా ఉన్న పద్మశాలి ప్రముఖులు ఒక రాజకీయ నిధిని ఏర్పాటు చేయాలి. ఇది ఎమ్మెల్యే, ఎంపీ, ఎమ్మెల్సీ వంటి ఉన్నత పదవులకు పోటీ చేయాలనుకునే సమర్థవంతమైన, నిజాయితీ గల పద్మశాలి అభ్యర్థులకు ఆర్థిక సహాయం అందించడానికి ఉపయోగపడుతుంది. కేవలం వ్యక్తిగత ఖర్చులకే పరిమితం కాకుండా, సామూహిక రాజకీయ పెట్టుబడిగా మారాలి.

**పార్టీలపై వ్యూహాత్మక ఒత్తిడి:** అన్ని ప్రధాన రాజకీయ పార్టీలతో నిరంతరం, వ్యూహాత్మకంగా సంప్రదింపులు జరుపుతూ, పద్మశాలి జనాభా బలాన్ని, వారి ఓటు బ్యాంకు శక్తిని పార్టీలకు గణాంకాలతో సహా వివరించాలి. కీలక ఎన్నికలలో టిక్కెట్ల కేటాయింపులో పద్మశాలీలకు కనీస ప్రాధాన్యత ఇవ్వాలని, లేకపోతే ఏకపక్షంగా వ్యతిరేకిస్తామని గట్టిగా చెప్పాలి.

**3. నాయకత్వ నవశకం: యువతకు పట్టం కట్టాలి!**

**శిక్షణ, ప్రోత్సాహం:** యువతను రాజకీయాల్లోకి ఆకర్షించడానికి ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు, నాయకత్వ లక్షణాల పెంపొందించే వర్క్‌షాప్‌లు నిర్వహించాలి. స్థానిక స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు వారికి మార్గదర్శకత్వం చేస్తూ, ప్రోత్సహించాలి.

**అనుభవంతో, యువతకు చేయూత:** అనుభవజ్ఞులైన నాయకులు తమ జ్ఞానాన్ని, అనుభవాన్ని యువ నాయకులకు పంచుతూ, వారికి వేదిక కల్పించాలి. కేవలం తామే అధికారం అనుభవించకుండా, అన్నిట్లో కొత్త తరం నాయకత్వాన్ని ప్రోత్సహించాలి.

**4. మీడియా, సామాజిక మాధ్యమాలను ఆయుధంగా మారుద్దాం:**
పద్మశాలి కులస్తులు ఎదుర్కొంటున్న సమస్యలు, వారి ఆకాంక్షలు, సంఘం విజయాలను విస్తృతంగా ప్రచారం చేయాలి. సొంత డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లు, సామాజిక మాధ్యమాలను సమర్థవంతంగా ఉపయోగించుకుని, ప్రజల్లో, రాజకీయ వర్గాల్లో తమ ప్రభావాన్ని, ప్రాధాన్యతను పెంచుకోవాలి.

**5. నిరంతర రాజకీయ, సామాజిక భాగస్వామ్యం:**
కేవలం ఎన్నికల సమయంలోనే కాకుండా, ఏడాది పొడవునా రాజకీయ, సామాజిక కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనాలి. స్థానిక సమస్యలపై తక్షణమే స్పందిస్తూ, ప్రజలకు అండగా నిలబడాలి. ఇది ప్రజల్లో మన గుర్తింపు, విశ్వసనీయతను పెంచుతుంది.

**ముగింపు:**
తెలంగాణ రాజకీయాల్లో పద్మశాలి కులస్తులు తమదైన ముద్ర వేయాలంటే, ఇకపై కేవలం జనాభా సంఖ్యతో సరిపెట్టుకుంటే కుదరదు. ఆ సంఖ్యను ఓటు బలంగా, ఆ ఓటు బలాన్ని రాజకీయ శక్తిగా మార్చగల సమష్టి కృషి, పటిష్టమైన వ్యూహం, నిరంతర నాయకత్వ వికాసం అత్యవసరం. మనలోని లోపాలను సరిదిద్దుకుని, ఐక్యంగా, వ్యూహాత్మకంగా ముందుకు సాగితేనే మనం రాజకీయంగా ఎదగగలం. లేని పక్షంలో, జనాభా అధికంగా ఉన్నప్పటికీ, రాజకీయంగా అణగారిన వర్గంగానే మిగిలిపోయే ప్రమాదం ఉంది. ఈ ప్రశ్నకు సమాధానం మన చేతుల్లోనే ఉంది. మనం మేల్కొంటామా, లేక నిద్రపోతూనే ఉంటామా?

**పల్నాటి రఘు (పద్మశాలి) నిజామాబాద్.**

## లోపించిన పారిశుధ్యం

- **పట్టించుకొని మున్సిపల్ అధికారులు**
- **దోమల బెడదతో ప్రబలుతున్న విష జ్వరాలు**



**చట్టం ఆర్మూర్:** ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని 26వ వార్డు రాజారామ్ నగర్ కాలనీలో గల నిజాం సాగర్ కెనాల్ కు ఆనుకొని ఉన్నటువంటి వీధుల్లో మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని కాలనీ వాసులు మండి పడుతున్నారు. సులేమాన్ నఫీసా మస్జిద్ వెనుకాల గల వీధుల్లో డ్రైనేజీలు కనిపించకుండా చెట్లు పెరిగిపోవడంతో అందులో పాములు, తేళ్లు, విష సర్పాలు స్థావరాలు ఏర్పాటు చేసుకోవడమే గాక అక్కడ నిల్వ ఉన్నటువంటి వర్షపు నీళ్ళు అదేవిధంగా డ్రైనేజీ నీళ్లలో దోమలు తమ స్థావరాలను ఏర్పాటు చేసుకోవడం దానివల్ల ప్రతి ఇంటిలో డెంగ్యూ, మలేరియా లాంటి విష జ్వరాలు వస్తున్నాయని కాలనీవాసులు వాపోతున్నారు. మున్సిపల్ కార్మికులు ఎల్లప్పుడూ రోడ్డు వైపులో ఉన్నటువంటి డ్రైనేజీలు శుభ్రపరచడం తప్ప ఈ వీధుల్లో కెనాల్ కు ఆనుకొని ఉండడంతో చివరి భాగం కావడంతో నిర్లక్ష్యం చూపుతున్నారన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి డ్రై డే ఫ్రైడే కార్యక్రమం విఐపి వీధుల్లో తప్ప సామాన్య ప్రజలకు స్థానికులకు నోచుకోలేదు అంటున్నారు. కావున మున్సిపల్ కమిషనర్ తొందరగా స్పందించి దోమల నివారణకు ప్రత్యేకంగా పిచికారి చేయాలని, బ్లీచింగ్ పౌడర్ లాంటి మందులు వీధుల్లో తొందరగా చల్లే విధంగా ఏర్పాటు చేయాలని కాలనీ వాసులు కోరుతున్నారు.

## వినయ్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరిక



**చట్టం ఆర్మూర్:** నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ నియోజకవర్గంలోని నందిపేట మండలం సిహెచ్ కొండూరు గ్రామంలో శనివారం రోజు భారీగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి, సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. మాజీ సర్పంచ్ ప్రభాకర్ రావు, మాజీ ఉపసర్పంచ్ మంగు సందీప్, మాజీ ఉపసర్పంచ్ బాలనోళ్ల దేవిదాస్, నాయకులు వెలువల నరసయ్య, బోండ్ల వెంకటేశ, ఆర్య ప్రవీణ్, గుండు నాగేష్, ఆరే మీసాల రాజు, తెనుగు దేవేందర్, షాదుల్లా, జింకల శ్రీనివాస్, లక్కంపల్లి నవీన్, పెద్దనాగ రావు, గోనేటి దేవ రెడ్డి, తదితర బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా వినయ్ కుమార్ రెడ్డి, మాట్లాడుతూ గత పది సంవత్సరాలలో బిఆర్ఎస్ పార్టీ ఎలాంటి అభివృద్ధి చేయలేదు కానీ గెలిచిన రెండు సంవత్సరాలలో కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి, నాయకత్వంలో ఎన్నో అభివృద్ధి సంక్షేమ ఫలాలు పేదలకు అందిస్తుంది అన్నారు. అందుకే కాంగ్రెస్ పార్టీ అంటే అభిమానం చూపుతూ ఆకర్షితులు అవుతున్నారు అన్నారు. ఇంతే కాకుండా రాబోవు మూడు సంవత్సరాలలో ఈ తెలంగాణ రాష్ట్రాన్ని ఇంకా అభివృద్ధి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నందిపేట్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మంద మహిపాల్, ఆర్మూర్ పట్టణ నాయకులు, నందిపేట్ మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నీచపు ఆరోపణలు కాదు,సాక్ష్యాలతో ఆధారాలు చూపెట్టు

- **ఇక నుండి కౌశిక్ రెడ్డి పేరు కచరా రెడ్డి.**
- **మహిళలను అడ్డుపెట్టుకొని గెలిచిన కౌశిక్ రెడ్డి అదే మహిళల పట్ల అనుచితంగా మాట్లాడడం సిగ్గు చేటు.**
- **ఫోన్ ట్యాపింగ్ సూత్రదారులు బీఆర్ఎస్ నాయకులే..**
- **హుజూరాబాద్‌లో ఎమ్మెల్యే పదవి వదిలేసి హైదరాబాద్ లో వాచ్ మెన్ పని చేస్తున్నావా?**



**చట్టం, కమలాపూర్ :** మహిళలను అడ్డుపెట్టుకొని ఎమ్మెల్యేగా గెలిచి అదే మహిళల పట్ల అనుచితంగా మాట్లాడడం సిగ్గు చేటని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ ఒడితల ప్రణవ్ అన్నారు.కౌశిక్ రెడ్డి ఆరోపణలు కాదు ఆధారాలు చూపెట్టాలని ఇప్పటికే చాలాసార్లు చెప్పామని ఇకపై కౌశిక్ రెడ్డి పేరు కచరా రెడ్డి గా నామకరణం చేస్తున్నామని అన్నారు.హద్దులు దాటి ప్రవర్తిస్తే చూస్తూ ఊరుకోమని,హుజూరాబాద్ నియోజకవర్గాన్నీ గాలికి వదిలేసి హైదరాబాద్ అపార్ట్మెంట్ లో వాచ్ మెన్ పని చేస్తున్నాడని,ఉద్యోగాల పేరుతో డబ్బులు వసూలు చేసిన చరిత్ర కౌశిక్ రెడ్డిదని,ఈ విషయంపై ఆధారాలతో కాంగ్రెస్ పార్టీ నాయకులు చూపెట్టామని గుర్తు చేశారు.ఫోన్ టాపింగ్ సూత్రధారులు బీఆర్ఎస్ నాయకులేనని కావాలంటే మీ నాయకులను అడిగితే తెలుస్తుందని ప్రణవ్ అన్నారు.తన పేరు కోసం ఇంటివాళ్ళను కూడా ఫోన్ టాపింగ్ లోకి లాగడం కౌశిక్ రెడ్డి నీచ చరిత్రకు నిదర్శనమని అన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి,మంత్రుల పట్ల చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని,బేషరతుగా క్షమాపణ చెప్పాలని,లేని ఎడల తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

## పేలిన బస్సు టైర్... డ్రైవర్ చాకచక్యంతో తప్పిన పెను ప్రమాదం



**చట్టం, ఎల్లారెడ్డి :** ఎల్లారెడ్డి మండలంలోని హాజీపూర్ తాండ సమీపంలో శనివారం సాయంత్రం ఆర్టీసీ బస్సు టైర్ అకస్మాత్తుగా పేలిపోవడంతో పెద్ద ప్రమాదం తృటిలో తప్పింది. ఎల్లారెడ్డి నుండి కామారెడ్డికి ప్రయాణించే ఈ బస్సులో ఆ సమయంలో 70 మందికి పైగా ప్రయాణికులు ప్రయాణించగా దాదాపు ఎక్కువ మొత్తంలో విద్యార్థులే ఉన్నారు. బస్సు ముందున్నటువంటి ఎడమవైపు టైర్ ఒక్కసారిగా పెద్ద శబ్దంతో పేలడంతో ప్రయాణికుల్లో ఒక్కసారిగా ఉద్విగ్నత చోటుచేసుకుంది. అయితే, అప్రమత్తత కలిగిన బస్సు డ్రైవర్ సమయస్ఫూర్తితో బస్సును పూర్తిగా నియంత్రణలోకి తీసుకుంటూ రోడ్డు పక్కన ఆపడంతో పెను ప్రమాదం తప్పింది. బస్సు ఎదురుగా వాహనాలు లేకపోవడం కూడా ఒక అదృష్టమే అని అక్కడి ప్రత్యక్షసాక్షులు తెలిపారు. ఈ ఘటన అనంతరం ప్రయాణికులు డ్రైవర్ ధైర్యాన్ని ప్రశంసించారు. డ్రైవర్ చాకచక్యం వల్లే మనం ప్రాణాలతో బయటపడ్డామని 70 మంది ప్రయాణికులు డ్రైవర్ కి కితాబు తెలిపారు.

## హామీలు అమలు చేసేదే కాంగ్రెస్ సర్కార్



**చట్టం,శివ్వంపేట :** ఎన్నికలలో ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చేదే కాంగ్రెస్ సర్కార్ నైజమని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి, నర్సాపూర్ కాంగ్రెస్ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి అన్నారు. మండలంలోని పిల్లుట్ల, తిమ్మాపూర్,చిన్నగొట్టిముక్కుల, పాంబండ, కొంతాన్ పల్లి, శబాష్ పల్లి, దొంతి, శివ్వంపేట గ్రామాలలోని పలువురు లబ్ధిదారులకు ప్రభుత్వం నుండి మంజూరు అయిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను నవీన్ గుప్త నివాసంలో శనివారం అందజేశారు. ఈసందర్భంగా రాజిరెడ్డి మాట్లాడుతూ ఆపదలో ఉన్న బాధిత కుటుంబాలను ఆర్థికంగా ఆదుకోవాలనే ఉద్దేశ్యంతో సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను సకాలంలో అందించి ఆదుకుంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ వెంకట్రాంరెడ్డి, వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ ఉమాలక్ష్మీకాంతారావు, కమలపూల్ సింగ్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మాధవరెడ్డి, సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్త, వారాల గణేష్, కములయ్యగారి వెంకటేష్, దావుద్, బిస్కింద అంజయ్య, దేవనబోయిన కృష్ణ, ఇసారపు రాజుగౌడ్, శబాష్ పల్లి అయ్యగారి యాదగిరి, రాచుపల్లి బిక్షపతి, రాఘవరెడ్డి, మురళీ గౌడ్, కాముని శ్రీనివాస్, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్పీ ఆదేశాలతో ధాబాలపై రైడ్: కేసులు నమోదుచేసిన ఎస్సై బొజ్జ మహేష్




**చట్టం, ఎల్లారెడ్డి :** జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర (ఐపీఎస్) ఆదేశాల మేరకు, శనివారం ప్రత్యేక రైడ్‌ను ఎల్లారెడ్డి పోలీస్ బృందం నిర్వహించింది. ఈ తనిఖీల్లో భాగంగా, లక్ష్మాపూర్‌లోని శ్రీ మాతా ధాబా హోటల్ మరియు ఎల్లారెడ్డిలోని అన్నపూర్ణ ఫ్యామిలీ ధాబాలను పోలీసులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. తద్వారా, ఈ ధాబాల్లో మద్యం అక్రమంగా సేవించేందుకు అనుమతిస్తున్నట్టు స్పష్టమైన ఆధారాలు లభ్యమయ్యాయనీ, కాబట్టి ఇద్దరు ధాబా యజమానులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారిపై సంబంధిత సెక్షన్ల కింద కేసులు నమోదు చేయబడ్డాయని ఎల్లారెడ్డి ఎస్సై బొజ్జ మహేష్ తెలిపారు. ఆయనతో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ ఘటనకు సంబంధించి పూర్తిస్థాయి దర్యాప్తు కొనసాగుతోందని ఎస్సై బొజ్జ మహేష్ స్పష్టం చేశారు.

## వర్షాలతో అప్రమత్తంగా ఉండాలి : సబ్ కలెక్టర్ కిరణ్మయి



**చట్టం న్యూస్ బీర్కూర్ :** గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు ప్రజలు అధికారులు అప్రమత్తంగా ఉండాలని బాన్సువాడ సబ్ కలెక్టర్ డాక్టర్ కిరణ్మయి సూచించారు. శనివారం బీర్కూర్ తహసిల్దార్ కార్యాలయంలో రికార్డులను పరిశీలించారు. భూభారతి సర్వే వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామాలలో వర్షానికి దెబ్బతిన్న ఇండ్లలో ఉన్నవారిని సురక్షిత ప్రాంతాల్లో ఉంచాలని సూచించారు. కొత్తగా మండలానికి వచ్చిన తహసిల్దార్ సబ్ కలెక్టర్ ను కలిసి పూల మొక్కను బహుకరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సాయి భుజంగ రావు, నాయబ్ తహసిల్దార్ జి రవి కుమార్, గిర్దవార్ బి విజయ్ కుమార్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

Printed, Published and Owned by SIRIGADA PRASAD and Printed at INDUR OFFSET PRINTERS, Opposite Cheer Hanuman Temple, Weekly Bazar, Nizamabad District,Telangana 503001., and Published at: H.No. 3-3-486/2, Gayathrinagar, Varni road, Nizamabad District, Telangana - 503001.,Editor: SIRIGADA PRASAD. RNI.No. TELTEL/2010/32350. Cell ;9948884497. prasadsirigada27@gmail.com